

హైదరాబాద్ వార్త


# వామ్మో..న్యుమోనియా..!

**-చలి తీవ్రతతో వెంటాడుతున్న వ్యాధులు**
**-న్యుమోనియా లక్షణాలతో ఆస్పత్రుల బాట**
**-పెరుగుతున్న గొంతు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు**
**-జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యుల సూచన**





**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** చలితీవ్రత పెరగడంతో న్యూమోనియాతో వణికి పోతున్నారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులను పరిశీలిస్తే ప్రతి పదిమందిలో కనీసం రెండు న్యూమోనియా కేసులే ఉంటున్నాయి. అప్పుడే పుట్టిన బిడ్డనుంచి ఐదేళ్లలోపు ఈవ్యాధి బారిన అధికంగా పడుతున్నారు. పలువురు మృత్యువు బారినపడుతున్నారు. ప్రభుత్వ పరంగా వైద్యసేవలు అతంత మాత్రమే కావడంతో పేదలు బాధితులవుతున్నారు. దగ్గు, గొంతు నొప్పి,చెవి ఇన్ఫెక్షన్లను,న్యూమోనియా, బ్రాంకైటీస్, ఆస్త మాతో పాటు శ్వాసతీసుకోవడానాకి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిలోఫర్‌లో కూడా గత వారం నుంచి వివిధ రకాల సమస్యలతో చికిత్స కోసం పిల్లను తల్లిదండ్రులు తీసుకువస్తున్నారు. సాధారణ రోజుల్లో 600 వరకు ఓపి ఉంటే అది వెయ్యికి దాటింది. అందులో సుమారు 50-100కేసుల న్యూమోనియా లక్షణాలతో ఉంటున్నట్లు తెలుస్తుంది. కేవలం నిలోఫర్‌మాత్రమే కాకుండా గాంధీ,ఉస్మానియా, ఫీవర్ ఆసుపత్రికి సైతం రోగుల సంఖ్య పెరిగింది. ఈవ్యాధిబారిన పడేవారిలో పెద్దల్లో మద్య పానం, ధూమపానం, సమాయనికి ఆహారం తీసుకపోవడం వల్ల ఈవ్యాధి వస్తుండగా, చిన్నారుల్లో వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉండటం వల్ల,టీకాలు సరిగా వే యించకపోవ డం వల్ల సమంక్రమించే అవకాశం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. ప్రధానంగా గాలీనీరు ద్వారా ఇది సక్రమిస్తుంది. చిన్నారుల్లో పీల్చే గాలి,తాగే నీరు ద్వారా వ్యాధికారక బ్యాక్టీరీ యా లైదా వైరస్ గొంతు నుంచి ఊపిరితిత్తులకు చేర తుంది.అప్పుడు ఊపిరి తిత్తుల రుగ్మతకు గురై న్యూమోనియాగా మారుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయించక పోతే ఊపిరితిత్తుల నుంచి రోగపీడిత రక్తం గుండెకు సరఫరా అవుతుంది. గుండె ఇతర అవయ వాలకు రక్తాన్ని పంపు చేయడంతో శరీరమంతా ఇన్‌ఫెక్షన్ అవుతుంది.

**నాలుగు రకాలుగా సోకే అవకాశం..**

వ్యాధి తీవ్రతను బట్టి నాలుగురకాలుగా విభజించారు. బ్యాక్టీరియల్ నియోనియా,వైరల్ న్యూమోనియా శ్వాశకోస సంబంధిత న్యూమోనియా, ఫంగల్ న్యూమోనియా. బ్యాక్టీరియా వ్యాధి సాధారణంగా వచ్చేంది. దీనివల్ల శ్వాస తీసుకోవడంలో సమస్యలు వస్తాయి. ఇన్‌ఫ్లూయిజా ఏ,బి వ్యాక్సిన్లతో నివారించవచ్చు. శ్వాసకోస న్యూమోనియా శుభ్రంలేని ఆహారం, ద్రవాల ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఫంగల్ నియోనియా విష జ్వరం వచ్చినప్పుడు ఫంగస్‌ల కారణంగా వస్తుంది. ఆహారం తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వాంతులు అలవుతుంటే మాత్రం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయించడం అవసరం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూమోనియాకు సంబంధించి ఇచ్చే పీసీసీ వ్యాక్సిన్లు అందుబాటులో లేవు. వీటిని కొనుగోలు చేయాలంటే కనీసం 2వేల నుంచి 4వేల వరకు ఉంటుంది. కొన్ని రాష్ట్రాల్లో వీటిని ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుండగా,మన దగ్గర మాత్రం ఇంకా అందుబాటులో రాలేదు. దీంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తుంది. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సగటున రూ.5 వేల నుంచి 7వేల వరకు ఖర్చవతుంది. చలితీవ్రత పెరగడం,కేసుల తీవ్రత నేపథ్యంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో న్యూమోనియాకు సంబంధించిన చికిత్సలపై దృష్టి సారించి ప్రాణాపాయం నుంచి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది.

**ఈజాగ్రత్తలు అవసరం..**

-ఈకాలంలో పొగమంచు ఎక్కువ.ఫలితంగా గాలిలో కాలుష్యంపైకి పోదు. వాకింగ్‌కు వెళ్ళే వారు దీనిబారిన పడి వివిధ శ్వాసకోశ వ్యా ధులకు గురవుతా రు. బాగా ఎండవచ్చాక నగకకు వెళ్ళాలి. ఉన్ని దుస్తులు, చేతులకు తొడు గుల, ముక్కు, చెవులు మూసేలా ముసు గుల్లాంటివి ధరించడం వల్ల చల్లధనం నుంచి కాపాడుకోవచ్చు. సాయంత్రం సమయాల్లో వ్యాయామం చేయడం మంచింది.

-పిల్లలను బడులకు పంపే ముందు ఉన్నిదుస్తులు,షూ,చేతులకు తొడుగులు,కాళ్లు చేతులకు కప్పిఉంచేలా జాగ్రత్తలు తీసుకోవాలి. కాచి చల్లార్చిన నీటినే -నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు,ఎన్ఐసీయూ ఉన్న శిశువులు, అప్పుడే పుట్టిన శిశువుల పరంగా జాగ్రత్తలు తీసు కోవాలి. చేతులు శుభ్రం చేసుకోకుండా వారిని తా కకూడదు.

-గర్భిణులు,అయిదేళ్లలోపు పిల్లల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. రాత్రి ఉదయం, సాయంత్రంవేళల్లో బయటకు తిరగకుండా చూసుకోవాలి.

-అవయవ మార్పిడి చేసుకున్న వారిలో వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉటుంది. చలిలో తిరగడం వల్ల ఇలాంటి వారు త్వరగతిన వైరల్ వ్యాధులబారిన పడతారు. బయటకు వచ్చేటప్పుడు ముక్కు,నోరు,చెవులు, కప్పే మాస్కులను ధరించాలి. ఉన్ని దుస్తులను వేసుకోవాలి.

-ఎయిడ్స్,క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక రోగుల్లో వ్యాధి నిరోధశక్తి తక్కువ,చలిలో తిరగడం వల్ల శ్వాసకోశ, ఊపిరితిత్తుల వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది.

-బయట నుంచి ఇంటికి వచ్చినప్పుడు కాళ్లు,చేతులు, ముఖ్యం సబ్బుతో కడుక్కోవడ మంచింది. ఒకరి నుంచి మరొకరికి వైరల్ వ్యాధులు సోకకుండా చూసుకోవచ్చు.

-తుమ్మినప్పుడు,దగ్గినప్పుడు చేతి రుమాలు ముక్కు,నోటికి అడ్డంగా పెట్టుకోవాలి. మరుగుదొడ్లను వినియోగించాక సబ్బుతో చేతులు కాళ్లు కడుక్కోవాలి.

-పెంపుడు జంతువులను తాకినప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి. భోజనం వండే సమయంలో శుభ్రత పాటించాలి.

-సాధ్యమైనంత వరకు చల్లని పదార్థాలు, పానియాలకు దూరంగా ఉండాలి. గోరువెచ్చని నీటిని తీసుకోవాలి. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు..పిల్లలు,వృద్ధులు,న్యూమోనియ, స్వైన్‌ఫ్లూ సోకకుండా వ్యాకి న్లు తీసుకోవాలి.

# విధుల్లో చేరిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి

**-ఇటీవల ఝార్ఖండ్ ఎన్నికల పరిశీలకులుగా వెళ్ళిన కమిషనర్**
**-25రోజుల అనంతరం ప్రజావాణికి హాజరు**



ప్రజావాణిలను ఆర్జీదారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఇలంబర్తి తదితరులు

**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** 25రోజులపాటు ఝార్ఖండ్ ఎన్నికల పరిశీలకులుగా వెళ్ళిన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి తిరిగి విధుల్లో చేశారు. ఈమేరకు సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి హాజరై వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్జీదారులనుంచి ఫిర్యాదుల స్వీకరించారు అలాగే జిహెచ్ఎంసి వార్షిక బడ్జెట్, స్టాండింగ్ కమిటీ సమావేశాలలపై అధికారులతో చర్చించారు. ఈసందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంపై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 విన్నపాలు రాగా, పరిష్కారం నిమిత్తం ఆయా విభాగాలకు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, గీతా రాధిక, పంకజ, సరోజ, రఘు ప్రసాద్, సత్యనారాయణ, సుభద్ర దేవి, చంద్రకాంత్ రెడ్డి, సీఈ దేవానంద్, కోటేశ్వర రావు, అడిషనల్ సిసిపి లు గంగాధర్, ప్రదీప్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమిషనర్లు మహేష్ కులకర్ణి, హౌసింగ్ ఎస్ఈ కృష్ణారావు పీవీ రమణ రాజేశ్వర్ రావు, వాటర్ వర్క్స్ జి ఏం సాయి రమణ ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలపై చర్చలు జరపాలి

**-బి.పి.టి.ఎం.ఎం. జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి**




ధర్నాలో అభివాదం చేస్తున్న నాయకులు

**ధర్నాచౌక్, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యల పరిష్కారానికై డిసెంబర్ మొదటి వారంలో తెలంగాణ ప్రభుత్వం చర్చలు జరపాలని బి.పి.టి.ఎం.ఎం. జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్ లో తెలంగాణ ఆటో మరియు ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ యూనియన్స్ ఐకాస ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి రవిశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటో, ప్రైవేట్ రవాణా కార్మికుల సమస్యలు పరిష్కరించటంలో, సంక్షేమం అందించటంలో విఫలమయిందని ఆరోపించారు. నవంబర్ 7వ తేదీ వామపక్ష, టీఆర్ఎస్ పిలుపిచ్చిన ఆటో బంద్ రాజకీయ బంద్ అని, దీనికి ఆటో ఐకాస కు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆటో డ్రైవర్లకు ఇస్తామన్న 1200లు లేవు, సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయలేదు, ఏం సాధించారని తెలంగాణ ప్రభుత్వం విజయోత్సవం జరుపుకుంటున్నారని ప్రశ్నించారు. డీసీఎం డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సమ్మయ్య యాదవ్ మాట్లాడుతూ కేంద్రం పెంచిన రవాణా వాహనాల ఇన్సూరెన్స్ 50 శాతం తగ్గించాలని, గ్రేటర్ హైదరాబాద్ నగరంలో డీసీఎం గూడ్స్ వామనాల అనుమతి సమయం పెంచాలని, వన్ నేషన్, వన్ ట్యాక్స్ విధానం అమలుచేయాలని, జాతీయ రహదారులపై రాష్ట్ర ప్రభుత్వ చెక్‌పోస్టులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. టీఎస్‌పీటీఎంఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి హబీబ్ మాట్లాడుతూ... అంబులెన్స్‌ను, గూడ్స్ వాహనాల డ్రైవర్ల ఉపాధి దెబ్బతీస్తున్న పోర్టర్ కంపెనీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిషేధించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ఆటో యూనియన్ అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతీస్తున్న మహాలక్ష్మి పథకాన్ని పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. అధికంగా రాస్తున్న ఈ చలాన్లను, ఆర్టీఏలో దళారుల దోపిడీని అరికట్టాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో టీఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోస్, టీఆర్ఏకేటియూ రవి, టీఎస్‌యూఓడీఏ నాయకులు రవి, ఎన్‌టిఏడియూ బీఎంఎస్ ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.పెంటయ్య గౌడ్, డిసీఎం డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి సమ్మయ్య యాదవ్, టిఏడియూ కొమరయ్య, జేబీఎస్ శ్రీనివాస్, కిషన్, స్కూల్ వ్యాన్ డ్రైవర్స్ యూనియన్ వజ్రలింగం, సాయిలు, గ్రేటర్ హైదరాబాద్ మిని గూడ్స్ వెహికల్ యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్, జహంగీర్, పి.యాదగిరి, టీఎన్‌టియూసీ నాయకులు పాల్గొన్నారు.

# ఉర్దూ మీడియం డిఎస్సీ పోస్టులను భర్తీ చేయాలి

**-స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ డిమాండ్**

**ధర్నాచౌక్, నవంబర్ 25, ప్రభాతవార్త:** డీఎస్సీ సెకండ్ మెరిట్ లిస్ట్ తీసి, ఖాళీగా ఉన్న ఉర్దూ పోస్టులను భర్తీ చేయాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ నాయకులు ఫిరోజ్‌ఖాన్, అబ్దుల్ తాజ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఎస్ఐఓ మరియు డీఎస్సీ అభ్యర్థులు సంయుక్తంగా హంగర్ స్ట్రైక్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ ఉపాధ్యాయుల పోస్టులు 1183 ఖాళీగా ఉంటే కేవలం 570 మాత్రమే భర్తీ చేశారని గుర్తు చేశారు. తక్షణమే మిగిలిన పోస్టులు భర్తీ చేసి, డీఎస్సీ ఉర్దూ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో డీఎస్సీ ఉర్దూ అభ్యర్థులు పాల్గొన్నారు.

# రేవంత్ సారు .. నాభూమి నాకు ఇప్పించండి

**-నల్లగొండ జిల్లా ఇరికిగూడెం గ్రామానికి చెందిన వృద్ధురాలి మొర..**

**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** రేవంత్ సారు నా తల్లి నుంచి వారసత్వంగా వచ్చిన రెండు ఎకరాల 10 గుంటల భూమిని నాకు ఇప్పించాలని ఓ వృద్ధురాలు సిఎంను వేడుకంది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వృద్ధురాలు సావిత్రమ్మ ఆమె గోడును మీడియాకు ముందు వెల్లబోసుకుంది. నల్లగొండ జిల్లా దామచర్ల మండలం ఇరికి గూడెం లో రెండు ఎకరాల 10 గుంటల స్థలం తమకు ఉందని అన్నారు. తన తల్లి కొటిక లచ్చమ్మ నుంచి వారసత్వంగా వచ్చిన భూమిని 2020 వరకు సాగు చేసినట్లు చెప్పారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నేత, ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు అండతో అక్కడి కాంగ్రెస్ నేతలు తన భూమిపై నకిలీ దస్తావేజులు సృష్టించి అక్రమంగా స్వాధీనం చేసుకోనేందుకు ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వారసత్వ వచ్చిన భూమిని ఎలా దోచుకుంటారని ప్రశ్నిస్తే తనతో మానసిక వైకల్యంతో బాధపడుతున్న తన కుమారుడిపై తీవ్రంగా దాడి చేశారని కన్నీరు పెట్టుకుంది. ఈ అంశంపై నల్లగొండ రెవిన్యూ ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేయగా సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని ఆదేశించిందని చెప్పింది. తనకు న్యాయం చేయాలని దామరచర్ల ఎమ్మార్వోకు మొర పెట్టుకోగా ఐదు లక్షల వరకు లంచం డిమాండ్ చేశారని ఆరోపించింది. ఇప్పటికే వృద్ధాప్యంతో పాటు కుటుంబ ఆర్థిక కష్టాలలో నలిగిపోతున్న తన సమస్యపై దృష్టి సారించి న్యాయం చేయాలని వేడుకుంది

# పాతబస్తీలోని అపార్టుమెంట్‌లో లిఫ్ట్ కూలి ఆరుగురికి గాయాలు

**హైదరాబాద్, నవంబరు 24,ప్రభాతవార్త** పాతబస్తీలోని చందూలాల్ బరాదరిలోని అపార్టుమెంట్‌లో భవనం వద్ద లిఫ్ట్ కూలిపోవడంతో ఆరుగురికి గాయాలయ్యాయి. లిఫ్ట్ అకస్మాత్తుగా చెడిపోవడంతో లోపల ఉన్న ఆరుగురు ప్రయాణికులతో పాటు కుప్పకూలిన ఘటన జరిగింది. ఒక వ్యక్తికి కాలు ఫ్రాక్చర్ కాగా, మరో ఐదుగురికి వివిధ గాయాలయ్యాయి. అత్యవసర సేవలు చందూలాల్ బరాదరిలోని అపార్టుమెంట్ త్వరగా చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై విచారణ ప్రారంభించారు.ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయబడింది. ఈ సంఘటన నగరంలోని అపార్టుమెంట్ భవనాల్లో భద్రతా ప్రమాణాల గురించి ఆందోళనలను లేవనెత్తింది. తమ అపార్టుమెంట్ లిఫ్టులు, ఇతర అవసరమైన సౌకర్యాల నిర్వహణ గురించి నివాసితులు తమ భయాలను వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా నిరోధించడానికి రెగ్యులర్ తనిఖీలు, భద్రతా ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండటం చాలా కీలకం. చందూలాల్ బరాదరి వంటి అపార్టుమెంట్ భవనాల్లోని లిఫ్ట్ సేఫ్టీ సమస్య ఈ సంఘటనతో మాత్రమే కాదు. ఆగష్టు 2024 లో,నగరంలోని మరొక అపార్టుమెంట్ భవనంలో 65 ఏళ్ల వ్యక్తి లిఫ్ట్ డక్ట్ పడి అతని మరణానికి దారితీసిన విషాద సంఘటన జరిగింది. అపార్టుమెంట్లలోని అన్ని లిఫ్టులను క్రమం తప్పకుండా తనిఖీ చేసి భద్రతా ప్రమాణాల ప్రకారం నిర్వహించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు నివాసితులు, అధికారులు సూచిస్తున్నారు.

# రైల్ నిలయంలో 60 యేళ్ల రావి చెట్టును తొలగింపు

**-సురక్షితంగా ఇతర చోటికి తరలించిన దక్షిణ మధ్యరైల్వే**




రావి చెట్టును జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్ నిలయం ఆవరణలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న సుమారు 60 సంవత్సరాల వయస్సు ఉన్న రాగిచెట్టును సురక్షితంగా వేరేచోటికి తరలించి సెహబాష్ అనిపించుకున్నారు రైల్వే అధికారులు. వివిద పనులు చేసే క్రమంలో చెట్లు అడ్డుగా ఉందనే కారణంతో పలు చోట్ల భారీ చెట్లను కట్‌చేసే నేటీ రోజుల్లో సుమారు 60 ఏండ్ల వయసు ఉన్న భారి రావి చెట్టును రైల్వే అధికారులు సురక్షితంగా జేసీబీతో తొలగించారు. చెట్టు కొమ్మలను తొలగించి వివిద సాంకేతకతను జోడించి సురక్షితంగా వేరే చోటుకు తరలించారు. కర్నూల్‌కు చెందిన ప్రకృతి ఆరాదకులు, నిపుణులైన చంద్రమౌళి సహకారంతో ఈ ప్రక్రియను చేపట్టారు. చెట్టు పెరుగుదల కోసం ప్రత్యేక పరికరాలను ఉపయోగించారు. నూనెతతో కూడిన 50 కిలోల వేప పిండి కేక్‌ను ఉపయోగించడంతో పాటు 200 లీటర్ల నీటిలో కరిగించిన 2 లీటర్ల హ్యూమిక్ యాసిడ్‌ను చల్లడంతో పాటు 180 కిలోల సహజ ఎరువును తిరిగి నాటిన చెట్టు స్థలంలో ఉపయోగించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం రైల్వే అదికారులు తీసుకున్న ఇంజనీరింగ్ బృందాన్ని జీఎం అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు.

# భయం వద్దు..సాధారణ స్థాయిలోనే వాయు కాలుష్యం : పిసిబి

**హైదరాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త** నగరంలో వాయు కాలుష్యం సాధారణ స్థాయిలోనే ఉందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన పనిలేదని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పిసిబి తెలిపింది. సీజన్‌లో వాయు కాలుష్యంలో కొన్ని మార్పులు ఉంటాయని, ఇది సహజమని ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్(ఏక్యూఐ) 300కు చేరిందంటూ సోషల్ మీడియా ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపింది. వాస్తవ వాయి కాలుష్యాన్ని తెలుసుకునేందుకు సమీర్ యాప్‌ని చూడాలని కోరింది. హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యతను 14 ప్రదేశాల్లో నిరంతర పరిసర ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల ద్వారా ఆటోమెటిక్‌గా లెక్కిస్తున్నామని పేర్కొంది. మాన్యువల్‌గా 16 ప్రదేశాల్లో వాయు నాణ్యత పర్యవేక్షిస్తున్నట్లు తెలిపింది. నగరానికి సంబంధించిన ఏక్యూఐని తెలుసుకోవడానికి, దాంతోపాటు నిర్ణీత ధృవీకరణ తర్వాత ఇచ్చే ఏక్యూఐపై సందేశాల కోసం సమీర్ (ఎస్ఏఎంఈఈఆర్) యాప్‌ని ఉపయోగించాలని పిసిబి సూచించింది. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ ఆధారంగా గణించబడుతుందని, అయితే చాలా యాప్‌లు యూరప్, అమెరికా ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ ఆధారంగా ఏక్యూఐని గణిస్తున్నాయని తెలిపారు. ఇది మనకు వర్తించదని, ఇది అధిక ఏక్యూఐని సూచిస్తుందని గమనించవచ్చని పేర్కొంది. గత మూడు రోజులుగా హైదరాబాద్‌లో ఏక్యూఐ మధ్యస్థంగా ఉందని వివరించింది. ఈ ఏక్యూఐ వరుసగా 22, 23, 24 తేదీల్లో 120, 123, 123గా ఉందని, .ఏక్యూఐ వర్షాకాలంలో బాగుంటుందని, శీతాకాలంలో మధ్యస్థంగా ఉంటుంది, రుతువుల్ని బట్టి మారుతుందని పేర్కొన్నారు.

# ముగిసిన "వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్"

**-5రోజులపాటు అంగరంగ వైభవనంగా నిర్వాహణ**




కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేదకుమార్ తదితరులు

**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** డిపార్ట్మెంట్ ఆఫ్ హెరిటేజ్ తెలంగాణ ఈనెల 21 నుం 25 వరకు నిర్వహించిన వరల్డ్ హెరిటేజ్ వీక్ సెలబ్రేషన్స్ 2024 కార్యక్రమాలు ముగిశాయి. ఈమేరకు సోమవారం ముగింపు రోజు సందర్భంగా వారసత్వ పరిరక్షణలో యువతను నిమగ్నం చేయడమే లక్ష్యంగా గ్రాడ్యుయేట్ ఆర్కిటెక్చర్ విద్యార్థుల కోసం "పునరుజ్జీవన వారసత్వం" ముదుమల్ మెగాలిథిక్ మెంహిర్స్" పేరుతో డిజైన్ పోటీని నిర్వహించారు. ఈపోటీలు డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ తో కలిసి హైదరాబాద్ లోని జేబీఆర్ ఆర్కిటెక్చర్ కళాశాల నిర్వహణ బాధ్యత తీసుకుంది. ఈపోటీలకు ఎస్వీ కాలేజ్ ఆఫ్ ఆర్కిటెక్చర్, జేఎన్ఎట్‌టియుఎఫ్, ఉస్మానియా ఆర్కియాలజీ డిపార్ట్మెంట్ , ఆక్స్ఫర్డ్ గ్రామర్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సాయంత్రం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలను సత్కరించి వారికి సర్టిఫికేట్లు అందజేశారు. ఈసందర్భంగా హెరిటేజ్ తెలంగాణ శాఖ సంచాలకులు ఎన్. శ్రీధర్ మార్గదర్శకాలను అనుసరించి హెరిటేజ్ తెలంగాణ శాఖ 2 బ్రోచర్లు "సెంటినరీ హెరిటేజ్ మ్యూజియం" బౌద్ధుల సైట్ మ్యూజియం " ఫణిగిరి" విడుదల చేశారు.ఈసందర్భంగా డెక్కర్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ మహారాతియుగం మెనిర్స్ సైట్ విశిష్టమైన విలువను, దాని చారిత్ర, సాంస్కృతిక ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడాల తాత్కాలిక జాబితాలో ఈ ప్రదేశాన్ని చేర్చే లక్ష్యంతో పరిశోధన, డాక్యుమెంటేషన్,సంరక్షణ అధ్యయనాలను నిర్వహించడంలో తెలంగాణ వారసత్వ శాఖ,దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ సహకార ప్రయత్నాలను ఆయన వివరించారు. ఇలాంటి సంపదను భావితరాలకు అందించడం, మానవాళి ఉమ్మడి సాంస్కృతిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడం, ప్రపంచ వారసత్వ పటంలో తెలంగాణ ఖ్యాతిని నిలబెట్టడంలో వారసత్వ పరిరక్షణ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమానికి డెక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ ఎం. వేద కుమార్ అధ్యక్షత వహించారు.ఈకార్యక్రమంలో డైరెక్టర్ బి.నారాయణ, డిప్యూటీ డైరెక్టర్ నాగరాజ్, హెరిటేజ్ తెలంగాణ విభాగం, డాక్టర్ ఇ.శివనాగిరెడ్డి, ఇంటాక్ న్యూఢిల్లీ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ దీపేంద్ర శర్మ, కోటయ్య వింజమూరి,జయశ్రీ, ఇంటాక్ హైదరాబాద్ చాప్టర్ కన్వీనర్ అనురాధారెడ్డి పాల్గొన్నారు.



**ఎన్‌టిఆర్ స్టేడియంలలో చివరిరోజు జరిగిన కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు**



## కనుల పండువగా సాగిన అయ్యప్ప స్వామి పడిపూజ



హైదర్షాకోట్‌లో కనుల పండువగా జరిగిన అయ్యప్ప స్వామి పడిపూజ దృశ్యం

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో సంతోష్ కుమార్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజ కన్నుల పండువగా సాగింది. అయ్యప్ప పడిని రకరకాల పూలు, పళ్లతో అందంగా అలంకరించి మూడు గంటల పాటు అయ్యప్ప నామామృతాన్ని గానం చేస్తూ అయ్యప్ప స్వాములు, భక్తులు సంతోషానందాలకు గురయ్యారు. మధుసూధన్ గురుస్వామి చేతులపై జరిగిన ఈ పడిపూజ ఆద్యాంతం స్వాములను భక్తిసాగరంలో ముంచెత్తింది. పెద్ద ఎత్తున స్వాములు, భక్తులు పాల్గొని కలియుగ దైవమైన హరిహర తనయుడు అయ్యప్ప స్వామి కరుణా,కటాక్షాలకు పాత్రులయ్యారు. ఈపూజలో కార్పోరేటర్లు రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, గురుస్వాములు గోపిగౌడ్, ఉయద్‌గౌడ్, జతిన్,హార్తిక్, రాజుగౌడ్, శ్రీనివాస్‌గౌడ్‌పాల్గొన్నారు.

## ముగిసిన సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ మీట్




క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త:** తార్నాక ఫోరం ఫర్ సీనియర్ సిటిజన్స్, సీనియర్ సిటిజస్ అసోసియేషన్ ఫర్ స్పోర్ట్స్, గేమ్స్,నాగార్జునగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న జాతీయ స్థాయి సీనియర్ సిటిజన్స్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రసిడెంట్ టి.వీరావు, కార్యదర్శి శేషసాయి, మనోహర్ రెడ్డి, జెలందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ్ ఐనాల, తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు డా.పి.మోహన్‌రావు, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు పూర్తిస్థాయిలో కృషి



శ్రీ వివేకానందనగర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలంటూ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌కు వినతీపత్రం అందజేస్తున్న సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు.

**యూసుఫ్‌గూడ, నవంబరు 25, ప్రభాతవార్త :** బస్తీల కాలనీలలో నెలకొన్న సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తమవంతు కృషిచేయడం జరుగుతుందని అల్లాపూర్ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బొల్లు శ్రీనువాసరావు పలు సమస్యలను పరిష్కరించాలంటూ కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌కు వినతీపత్రం సమర్పించారు. కాలనీలో సిసిరోడ్లు, విద్యుత్ దీపాలు, కమ్యూనిటీ హాల్‌పై అదనపు గదులు నిర్మించాలని, నూతన ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ స్థంబాలు ఏర్పాటుచేయాలని కోరగా అందుకు స్పందించిన కార్పోరేటర్ తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలన్నింటిని స్థానిక శాసన సభ్యులు మాదవరం కృష్ణారావు దృష్టికి తీసుకువెళ్ళి పూర్తి స్థాయిలో పరిష్కారం అయ్యేలా కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెవ్వూరి మధుసూదన్, రోషయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం



హెచ్ఎఫ్‌నగర్ ఫేజ్ 1లో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం చేస్తున్న దాతలు.

**యూసుఫ్‌గూడ, నవంబర్ 25, ప్రభాతవార్త :** రహ్మత్‌నగర్ డివిజన్ పరిధిలోని హబీబ్ ఫాతిమానగర్ ఫేజ్ 1 శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ పార్వతి సమేత, శ్రీ ముక్తేశ్వర స్వామి, శ్రీ షిర్డిసాయిబాబా, నవగ్రహ దేవాలయాల సముదాయంలో అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు దాతల సహకారంతో ఈ అన్నదానం కొనసాగుతుంది. సోమవారం వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు.

## పారిశుద్ధ్యంపై కూడా దృష్టి పెట్టండి

**-టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా**



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నేత సాయిబాబా

**ముషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** జీహెచ్ఎంసీ కేవలం టాక్స్‌లు వసూలు చేయటం పైనే కాకుండా పారిశుద్ధ్యం పై కూడా దృష్టి పెట్టాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా సూచించారు. సోమవారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరం మొత్తం పారిశుద్ధ్యం చేసేవాళ్ల కరువై ఎక్కడికి అక్కడ దుర్గంధంతో వీధులన్నీ కంపు కొడుతున్నాయని ఆరోపించారు. ఒకానొకప్పుడు అబిడ్స్‌లోని మోతీ మార్కెట్ వంటి అనేక మార్కెట్లు ప్రజలకు చవక ధరలకు వస్తువులను అందించేవని, అటువంటి మార్కెట్‌లు ఇప్పుడు ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురై, వర్తకులు షాపులు ఎత్తివేయటంతో ముష్టి వాళ్లకు ఆవాసంగా మారిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, మూతపడిపోయిన మున్సిపల్ మార్కెట్‌లను పునరుద్ధరించాలని, లేనిపక్షం ప్రజలకు అవగాహన కల్పించి, పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, పి.బాల రాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల సింహగర్జన సభ

**సైఫాబాద్, నవంబరు 25 ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, రాష్ట్రంలోని లక్షలాది మంది మాలల డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్ పేరిట ఈ డిసెంబరు 1న సికింద్రాబాద్‌లోని పెరేడ్‌గ్రౌండ్‌లో 'మాలల సింహగర్జన సభ' నిర్వహిస్తున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఛైర్మన్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సమితి ఆధ్వర్యంలో ఈ సింహగర్జన సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, రిజర్వేషన్లను కాపాడుకోవడానికి దళితులంతా ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులు, కార్మికులు, మహిళలు ముందకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014 జూన్ మాసం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వం కల్పించిన సంక్షేమ పథకాల వారిగా లబ్ధి పొందిన ఎస్సీ కులాలపై శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని, రాష్ట్రంలో పెరిగిన ఎస్సీ జనాభా ప్రకారం ఎస్సీలకు 15 శాతం నుంచి 22 శాతానికి రిజర్వేషన్‌లు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సంక్షేమ ఫలాలు, దళిత బంధు లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం కులాల వారిగా విడుదల చేయాలని, దేశంలోని బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు కేంద్రం ఎందుకు ప్రారంభించలేదో కేంద్ర ప్రభుత్వం, బిజెపి సమాధానం చెప్పాలని, మాల, మాదిగ, ఉప కులాల జనాభాను లెక్కించి విడుదల చేయాలని, కే ంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేయాలని జి.చెన్నయ్య కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు మంద రంజీత్‌కుమార్, చెరకు రాంచందర్, శివ, సింగపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జి.చెన్నయ్య

### వెన్నెల గద్దర్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌరి శంకర్, రవి



వెన్నెల గద్దర్‌కు అభినందనలు తెలుపుతున్న కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్,నందికంటి రవి తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్‌గా డాక్టర్ వెన్నెల గద్దర్ సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గం సికింద్రాబాద్ రెజిమెంటల్ బజార్‌కు చెందిన కాంగ్రెస్ గ్రేటర్ ఉపాధ్యక్షులు అల్లాడి గౌరి శంకర్, నంది కంటి రవిలు వెన్నెల గద్దర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతల ఏ.బాబురావ్ ముదిరాజ్, కేక్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### మోండా డివిజన్ అభివృద్ధికి కృషి : కొంతం దీపిక



నాలా బజార్‌లో మరమ్మత్తులు చేయిస్తున్న కార్పోరేటర్ కొంతం దీపిక తదితరులు

**అడ్డగుట్ట,నవంబర్ 25 ప్రభాతవార్త:** మోండా డివిజన్‌లోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సోమవారం డివిజన్ పరిధిలోని నాలా బజార్, శంకర్ వీధి ప్రాంతాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు, నాలాలు,డ్రైనేజీలను ఆమె పర్యవేక్షించారు. పాడైన షాబాద్ బండలు, మ్యాన్‌హోల్లను జిహెచ్ఎంసి సిబ్బందితో మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత కొంతం నరేశ్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై సుప్రీం కోర్టు తీర్పు బాధాకరం

**- ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**

**ముషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:** జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలకు జీహెచ్ఎంసీ పరిధిలో ప్రభుత్వం ఇచ్చిన భూముల కేటాయింపులను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వటం బాధాకరమని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, బసవ పున్నయ్య పేర్కొన్నారు. సోమవారం వారు ఒక ప్రకటన చేస్తూ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చే విషయంలో సుప్రీం కోర్టు మానవీయ కోణంలో ఆలోచించి తీర్పు ఇవాల్సి ందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమం విషయంలో ప్రభుత్వ వైఫల్యం, నిర్లక్ష్యం, తప్పుడు విధానాల కారణంగానే జర్నలిస్టులు ఇటువంటి పరిణామాలు ఎదుర్కొనవలసి వస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, నిపుణులను సంప్రదించి, భవిష్యత్తులో న్యాయపరమైన అడ్డంకులు రాకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.

### ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న**




ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న

**చార్మినార్,నవంబరు 25 ప్రభాతవార్త :** ప్రజా వాణి కార్యక్రమాన్ని పాతనగరం ప్రజలు అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని జిహెచ్ఎంసి చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ వెంకన్న తెలిపారు. పాతబస్తీ నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్తీ,కాలనీ వాసులు స్థానికంగా ఉన్న సమస్యలపై ఫిర్యాదులు చేస్తే,వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్ఈ మహేశ్వర్‌రెడ్డి,డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి,యుబిడి డిప్యూటీ డైరెక్టర్ అమీనా బీ,మలేరియా విభాగం సీనియర్ ఎంటమాలజిస్ట్ నామల శ్రీనివాస్,టౌన్ ప్లానింగ్ సిపి ఎంఎ మాజిద్,ఎలక్ట్రికల్ ఈఈ రామారావు,బిల్ కలెక్టర్ రాజేష్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అయ్యప్పలకు ఆల్పహారం,అన్నదానం



సమావేశంలో మాట్లాడుతున్న బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణగురుస్వామి

**అఫ్జల్‌గంజ్,నవంబర్ 25ప్రభాతవార్త:** ప్రతి యేటా మాదిరిగానే కార్తీక మాసంలో ఉస్మాన్ గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ఆధ్వర్యంలో నెలకుపైగా అయ్యప్పస్వాములకు ఉచితంగా ఆల్పహారం, అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించడం జరుగుతుందని బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ గురుస్వామి,ప్రధానకార్యదర్శి మేడిశెట్టి రాకేష్,కోశాధికారి సి.ఏ.అనిల్‌నాయర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు ఉస్మాన్ గంజ్‌లోనిబాస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో క్యాతం రాధాకృష్ణగురుస్వామి మాట్లాడుతూ గత16 సంవత్సరాలుగా అయ్యప్ప మాల దీక్ష ధరించిన అయ్యప్ప స్వాములకు 41 రోజుల పాటు అన్నదానం, ఆల్పాహారం అందచేస్తున్నామన్నారు. త్వరలో ఎగ్జిబిషన్ మైదానంలో కూడా భారీ ఎత్తున్న అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తామని రాధాకృష్ణ తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ అయ్యప్పసేవా సమితి ప్రతినిధులు కాటేపల్లి రాజు,నార్లజగదీష్, నర్సింగ్ రావు, విజేందర్‌రెడ్డి,వై.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నాం : డిసి




**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నామని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు.సోమవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో డిసి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజావాణికి ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించిన ఒక ఫిర్యాదును అందుకోవడం జరిగిందని ప్రజల సమస్యలు పరిష్కరించడం పై ఆయా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు.సర్కిల్ ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఫలించిన డికె అరుణ పోరాటం

**-బిజెపి నాయకుడు బొక్క బాల్ రెడ్డి**



**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** గత కొద్ది రోజులుగా లగచర్ల రైతుల పట్ల నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై పోరాటం చేసిన మహబూబ్ నగర్ ఎంపీ,బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణమ్మ ప్రభుత్వం మెడలు వంచి రైతులకి న్యాయం చేయడం సంతోషకరం అని బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ...ముఖ్యమంత్రి గారు తమ సొంత లాభం కోసం లగచర్ల లో రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా ఫార్మా సిటీ పేరుతో భూసేకరణ చేపట్టి,అక్కడ తీవ్ర భయోత్పాతం సృష్టించి,రైతులని జైలు కి కూడా పంపిందని గుర్తు చేశారు.ఇది తెలుసుకున్న పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ రైతులకి అండగా నిలబడి,సొంత పార్లమెంట్ సెగ్మెంట్ లో ఉన్న ఊరిలోకి వెళ్తుంటే పక్క జిల్లా సరిహద్దులో కాన్వాయ్ ఆపి,ఎటువంటి నేరం చేయకపోయినా 151 పేరుతో ముందస్తు అరెస్ట్ చేసిన బెదిరిపోకుండా నిలబడి కొట్లాడారు అని కొనియాడారు. రైతుల పక్షాన పోరాడిన అరుణమ్మ,బీజేపీ నాయకుల తొలి విజయం అని అన్నారు.వారు ఇచ్చిన స్పూర్తితో తెలంగాణ లో బీజేపీ కార్యకర్తలంతా ప్రజా సమస్యలపై పోరాడాలి అని కోరారు. ప్రభుత్వం అరుణమ్మ కోరినట్టుగా రైతులపై కేసు లు బేషరతుగా ఉపసంహరించాలి బొక్క బాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు



కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని నెహ్రూ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు వాహనాలు నడిపేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో రోడ్డు సేఫ్టీ గురించి అవగాహన కల్పిస్తున్న మేడ్చల్ ఆర్టీవో రవాణాశాఖ అధికారి త్రివేణి, ఇతర సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
పేట్ బషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త

## నేటి ఇందిరా పార్కు మహాధర్నాకు తరలిరండి

**- సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రుద్రకుమార్ యాదవ్**

**నార్సింగి, నవంబర్ 25 ప్రభాతవార్త :** కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర సర్కారు తీరుకు నిరసనగా నేడు హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద ఏర్పాటు చేసిన మహాధర్నాకు పెద్ద ఎత్తున కార్మిక సోదరులు తరలి వచ్చి విజయవంతం చేయాలనం సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జాజుల రుద్ర కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మణికొండ మున్సిపల్ పరిధిలోని కార్మికులందరికితో కలిసి ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా రుద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ, కార్పోరేటర్లకు కొమ్ము కాస్తుందని ఆరోపించారు. ఇందుకు నిరసనగా 10.జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చాల ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తున్నామని వివరించారు. నేడు అన్ని మండల, జిల్లా కేంద్రాలలో నిరసనలు చేసేందుకు పిలుపునిచ్చాయని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్‌లో 65.వేల మంది కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు విదులు నిర్వహిస్తున్నారని, వీరికి పనికి తగ్గ వేతనాలు ఇవ్వకుండా దోపిడికి గురి చేస్తున్నారన్నారు. కార్మికులందరికి రూ.26.వేల జీతం ఇవ్వాలని, ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, రూ.15లక్షల ఇన్సూరెన్స్ చేయించాలని, మరణిస్తే దహసన సంస్కారాల కోసం రూ.30.వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డప్పు ప్రవీణ్ కుమార్, రాజు, చిట్టిబాబు, హంసమ్మ, సరళ, చంద్రకళ, రమలతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపల్ పరిధిలో ఇందిరా పార్కు ధర్నాకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు.

## పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలి

**బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్**

**హైదరాబాద్,నవంబర్ 25,ప్రభాతవార్త:** ఈశీతాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలని అలాగే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను దేశవ్యాప్తంగా రద్దుచేయాలని బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ అన్నారు. ఈమేరకు సోమవారం విద్యానగర్‌లోని బిసిభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటన ఎన్నికల ప్రచారంలో బిసిల ఓట్లేలక్ష్యంగా, నేను బిసినని ప్రచారం చేసుకున్న ప్రధాని నరేంద్ర మోడీ, 2018లో పార్లమెంటు సాక్షిగా దేశ జనాభా గణనలో బిసి కులాల గణన చేపడుతామన్న హామీని విస్మరిచారని అన్నారు.కావున కేంద్రంలోని ఎన్డీఏ కూటమి పార్టీలు కులగణనపై ఒత్తిడి తేవాలన్నారు. అలాగే కేంద్రం బిసి బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు. జనవరి నుండి ప్రారంభమయ్యే దేశ జనాభా గణనలో బిసి ల కులాల గణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగ నియమాకాల్లో క్రిమిలేయర్ విధానాన్ని ఎత్తివేయాలని, బీసీ అట్రాసిటీ చట్టం ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పించాలని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 రిజర్వేషన్లు కల్పించడానికి సంకల్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగె మల్లేష్ యాదవ్, నిఖిల్, వెంకట్ రాములు,పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడతున్న కృష్ణయాదవ్ తదితరులు

## వాణిజ్య పన్నుల శాఖల్లో ప్రమోషన్లు లేనట్లేనా?

**గన్‌ఫౌండ్రి,నవంబర్ 25ప్రభాతవార్త:** వాణిజ్య పన్నుల శాఖ జిఎస్‌టి శాఖలో ప్రమోషన్ల లొల్లి కొనసాగుతుంది.కొన్ని నెలల క్రితం డిపిసి డిపార్ట్‌మెంట్ ప్రమోషన్ కమిటి పలు విభాగాల అధికారులకు చట్టారీత్యా ప్రమోషన్లఇచ్చినా ఉన్నతాధికారులు అమలు చేయకపోవడంతో వారంతా గగ్గోలు పెడుతున్నారు. అంతేకాక పలు విభాగాలల్లో కొన్ని ఏళ్లుగా ప్రమోషన్లు లేక ఎదురు చూస్తున్న వందలాది మంది జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్‌అసిస్టెంట్లు ప్రమోషన్లు ఇవ్వకపోడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఆటు పాటు అసిస్టెంట్ కమీషనర్, డిప్యూటి కమీషనర్లను జాయింట్ కమీషనర్లుగా,అడిషనల్ కమీషన్లుగా ప్రమోషన్లు ఇస్తూ డిపిసి ఆదేశాలు జారీచేసింది. కాని ప్రమోషన్లు పొందిన ఈ అధికారులంతా ఉన్నత పదవులకు వెళ్లడంలేదు.తమ కుర్చీలకు అంటుకుని ఇదే స్థానంలో విధులు నిర్వహిస్తున్నారు.డిపిసి నిబంధనలకు వ్యతిరేకంగా కొంత మంది అధికారులు ప్రమోషన్లు పొంది కూడా తమ, తమ స్థానాలను వదలకపోవడంతో సిటిఓలూ, సిటిఓలను,అసిస్టెంట్ కమీషనర్లుగా,అసిస్టెంట్ కమీషనర్లును డిప్యూటి కమీషనర్లుగా డిపిసి ప్రమోషన్లు ఇచ్చింది.వీరు మాత్రం తమ ప్రమోషన్లు పొంది చట్టప్రకారం విధులు నిర్వహిస్తున్నారు .దాదాపు 300మంది జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, రావాల్సి ఉండగా కేవలం 150మందికి మాత్రమే ఎలా పోస్టింగ్ ఎలా ఇస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం వెంటన తగిన చర్యలు తీసుకుని జూనియర్ అసిస్టెంట్లకు,సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి ఇవ్వాలని డిమాండ్‌చేస్తున్నారు. వీరందరికి వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని,అంతేకాక కొంత మంది సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా ఇన్‌చార్జ్ ఏసిటిఓలుగా ప్రమోషన్లు ఇస్తే జూనియర్,సీనియర్ అసిస్టెంట్లకు ఎంతో న్యాయం జరుగుతుంది పలువురుపేర్కొంటున్నారు.

### డైరీ టెక్నాలజీ కళాశాలకు రూ. 4 కోట్ల విరాళం



**అత్తాపూర్ నవంబరు25,ప్రభాతవార్త :** పీవీ నరసింహ రావు తెలంగాణా పశువైద్య విద్యాలయ పరిధిలోని కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డైరీ 4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది.సోమవారం దొడ్ల డైరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ సీఈఓ వి.కి రెడ్డి విశ్వవిద్యాలయ ఉప కులపతి మరియు పశు సంవర్ధక శాక ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సబ్యాసాచి ఘోష్, ఐఏఎస్‌లను కలిసి విరాళాన్ని అందించారు.. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డైరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్ హెచ్ 44 నుండి కళాశాల వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల నుండి బాలుర వసతి గృహం మరియు బాలికల వసతి గృహం వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మత్తులు మరియు రంగులు వెయ్యటం కళాశాల ప్రాంగణం లో సుందరీకరణ, మినీ డైరీ ప్లాంట్ ఏర్పాటు మరియు ఇతర అవసరమైన పరికారాలను ఏర్పాటు చేస్తామని సీఈఓ వి. కే రెడ్డి తెలిపారు. ఈ పనులకు సంబంధించిన వివరాలను తెప్పించుకొని కావలసిన విశ్వ విద్యాలయ ఆమోదాన్ని ఇవ్వవలసిందిగా ఉప కులపతి సబ్యాసాచి ఘోష్, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్రను ఆదేశించారు ఈ సందర్భం గా విశ్వవిద్యాలయ ఉప కులపతి శ్రీ సబ్యాసాచి ఘోష్, ఐఏఎస్, మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన దొడ్ల డైరీ యాజమాన్యం ముఖ్యంగా చైర్మన్ సునీల్ రెడ్డి మరియు వీ.కే రెడ్డి లను అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు. ఈ వసతుల కల్పనతో రాబోయే కాలంలో కళాశాలలో ఎంటెక్ కోర్సును ప్రారంభించే అవకాశం ఉంటుందని మరియు విద్యా ప్రమాణాలు మెరుగుపడి విద్యార్థుల నైపుణ్యము కూడా పెరుగుతుందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. శరత్ చంద్ర తెలిపారు.

### నిందితునికి మూడేళ్ళ జైలు శిక్ష విధించిన కోర్టు

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మైనర్ బాలికను ప్రేమ పేరుతో వేధించి వెంటపడి అసభ్యకర ప్రవర్తనతో లైంగిక దాడికి యత్నించిన ఓ కామాంధునికి కోర్టు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించింది. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి సంబంధించిన ఈ పోక్సో కేసు, తీర్పు వివరాలను ఇన్స్‌పెక్టర్ సుధాకర్ వెల్లడించారు. బాలాపూర్ సమీపంలోని ఉస్మాన్‌నగర్‌కు చెందిన మహ్మద్ జియాన్ అలియాస్ ఒమర్ (23) వృత్తిరీత్యా డ్రైవర్. అయితే 2020వ సంవత్సరంలో బాలాపూర్ పిఎస్ పరిధిలోని ప్రాంతంలో నివసిస్తున్న ఓ మైనర్ బాలికపై కన్నేసిన జియాన్ కామంతో వెంటపడి ప్రేమిస్తున్నానంటూ లైంగిక దాడికి ప్రయత్నించాడు. దీంతో ఫిర్యాదు అందడంతో అప్పట్లో నిందితునిపై పోక్సో చట్టం కింద పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు జరిపారు. కోర్టుకు చేరిన ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీత వాదనలు వినిపించారు. ఈ నేపథ్యంలో పోక్సో కేసు పూర్వాపరాలు విచారించిన ఎల్‌బినగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఫాస్ట్ ట్రాక్ కోర్టు న్యాయమూర్తి ముద్దాయి అయిన జియాన్‌ను దోషిగా నిర్ధారించారు. ఈ మేరకు నిందితు నికి మూడేళ్ళ కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరి మానా విధిస్తూ తీర్పునిచ్చారు. అదే విధంగా బాధితురాలికి నష్టపరిహారం కింద రూ.10 వేలు అందించబడిందని ఇన్స్‌పెక్టర్ సుధాకర్ తెలిపారు.

### కాలేజీ ప్రిన్సిపాల్ మందలించడంతో విద్యార్థిని అదృశ్యం

**-చాకచక్యంగా వెతికి పట్టుకున్న పోలీసులు**

**తార్నాక, నవంబర్ 25 ప్రభాతవార్త:** కాలేజ్ ప్రిన్సిపల్ మందలించడంతో తీవ్ర మన స్థాపానికి గురైన ఓ విద్యార్థిని కళాశాల నుంచి వెళ్లిపోయిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని తార్నాకలో జరిగింది. పోలీసులు, బాదితుల ప్రకారం. మౌలాలీ ఎస్పీనగర్‌కు చెందిన శ్రీవైష్ణవి తార్నాకలోని డేవిడ్ మెమోరియల్ కళాశాలలో ఇంటర్మీడియట్ సీఈసీ ఫస్ట్ ఇయర్ చదువుతోంది.ఆమె మధ్నాహ్నం భోజన విరామ సమయంలో క్యాంటిన్‌లో కూర్చొని ఇతర స్నేహితులతో మాట్లాడుతుండగా ప్రిన్సిపల్ ఆమెపై మండిపడింది. దీంతో ఈమె తీవ్ర మనస్థాపానికి గురై ఎవరికి చెప్పకుండా కాలేజ్ నుంచి బయటకు వెళ్లిపోయింది. సాయంత్రం మూడు గంటల తరువాత తన తండ్రికి ఫోన్ చేసి ఏడ్చుకుంటూ సారీ డాడి అంటూ ఫోన్ పెట్టేసింది. దీంతో ఆందోళనకు గురైన వారి తల్లితండ్రులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కాలేజ్‌కు చేరుకొని కాలేజ్ ప్రిన్సిపల్‌పై మండిపడ్డారు. కాలేజ్ సమయాల్లో పాపను ఎలా బయటకు వెళ్లనిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా వారి కుటుంభసభ్యులు, వారి స్నేహితులు చేరుకున్నారు. కాగా ఓ.యూ పోలీసులు చాకచక్యంగా రాత్రి ఆమెను పట్టుకొని వారి కుటుంభ సభ్యులకు అప్పగించారు.

## శ్రీ సత్యదేవుడి ఆలయంలో అయ్యప్పస్వాముల వివాదం..!

**-ట్రస్టీ చైర్మన్, అయ్యప్పస్వాముల పరస్పరం ఫిర్యాదులు**

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆల యంలో ఆలయ ట్రస్టీ చైర్మన్‌కు, అయ్యప్పస్వాములకు మధ్య జరిగిన వివాదం పోలీస్‌స్టేషన్‌కు చేరింది. వివ రాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణస్వామి ఆలయంలో గత 20 రోజుల క్రితం అదే ప్రాంతానికి చెందిన పలువురు అ య్యప్ప స్వాములు ఆలయంలో విడిది చేశారు. ఆల యంలోని ఒక గదిలో ఉంటూ పూజలు చేసుకుంటున్నారు. ఇదే క్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ నరసింహారెడ్డికి, ఆలయంలో ఉంటున్న అయ్యప్పస్వాములకు గుడికి డబ్బులు కట్టే విషయంలో కొద్ది రోజుల నుంచి వివాదం జరుగుతోంది. ప్రతి ఏటా గుడిలో ఉండే అయ్యప్పస్వాములు దేవాదాయశాఖ అధికారుల నుంచి అనుమతి తీసుకుని రూ.50వేలు చెల్లించే వారని ట్రస్టీ చైర్మన్ పేర్కొంటున్నారు. ఆలయం నుంచి తగు రసీదు కూడా ఇచ్చామని తెలిపారు. అయితే ఈ ఏడాది ఆల యంలో దేవాదాయశాఖ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా ఆలయంలో వంద మంది వరకు ఉంటున్నా రని, దీనిని ప్రశ్నించిన తనపై బెదిరింపులకు పాల్పడు తున్నారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం సాయంత్రం బోరు నీరు వృధాగా పోతుందని మోటర్ ఆపేందుకు గుడి వద్దకు రాగా తనను నిర్బంధించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా అయ్యప్పస్వాములు స్పందిస్తూ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి స్వాములపై దౌర్జన్యానికి పాల్పడుతు న్నారని, ఆదివారం తాగి వచ్చి ఆలయం వద్ద చైర్మన్ తమను దూషిస్తూ గొడవ చేశారని అయ్యప్పస్వాములు పేర్కొంటున్నారు. దీనిపై తాము పోలీసుకు ఫిర్యాదు చేసినట్లు అయ్యప్పస్వామి సత్యనారాయణ తెలిపారు. అయ్యప్పస్వాములపై వేధింపులకు పాల్పడడమే కాకుం డా భక్తులకు బెదిరిస్తున్నారని తెలిపారు. చైర్మన్ పదవి గడువు కూడా ముగిసిందని వారు ఆరోపించారు. దీనిపై త్వరలోనే దేవాదాయశాఖ అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇరు వర్గాల ఫిర్యాదులు తీసుకుని ఉప్పల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## కంటోన్మెంట్‌లో టిడిపిని బలోపేతం చేయాలి : నర్సింగ్



1వ వార్డు నేతాజీ నగర్‌లో టీడిపి సభ్యత్వ నమోదును చేయిస్తున్న ఆ పార్టీ నేత జనగాం నరి ్సంగ్

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు,నాయకులు సైనికుల్లా పనిచేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ టీడిపి అడహక్ కమిటీ మెంబర్ జనగాం నర్సింగ్‌రావ్ తెలిపారు. సోమవారం కంటోన్మెంట్ 1వ వార్డులోని బోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన టీడిపి సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో ఆయన పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో టీడిపి పూర్వ వైభవాన్ని తీసుకు వచ్చేందుకు కార్యకర్తలు చురుకుగా పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అశోక్ యాదవ్, అను రాధ, రూపేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు రోడ్డు భద్రతా సూత్రాలు పాటించాలి : బిక్షపతి




మారేడ్‌పల్లి శ్రీ చైతన్య రోడ్డు పాఠశాలలో రోడ్డు భద్రతలపై సూచనలు ఇస్తున్న ట్రాఫిక్ పోలీస్‌లు

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** వాహన చోదకులు రోడ్డు భద్రతా సూ త్రాలను తప్పని సరిగా పాటించాలని, లేని పక్షంలో రోడ్డు ప్రమదాలు జరుగుతాయని మారేడ్‌పల్లి బ్రాంచ్ శ్రీ చైతన్య స్కూల్ డీన్ బిక్షపతి, ప్రిన్సిపాల్ రమ్య, ట్రాఫిక్ కానిస్టేబుల్ దేవిని లోకేశ్‌లు తెలిపారు. సోమవారం మారేడ్‌పల్లి ట్రాఫిక్ పోలీస్‌లు ఏర్పాటు చేసిన రోడ్డు భద్రతా సూత్రాలపై హెల్మెట్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సులో వారు పాల్గొని రోడ్డు ప్రమాదాలపై పలు సూచనలు ఇచ్చారు. 18 సంవత ్సరాలలోపు యువకులు వాహనాలను నడపకూడదన్నారు. హెల్మెట్లు ధరించి ద్విచక్రవాహనాలు జరుపాలన్నారు. అదే విధంగా చౌరస్తాలలో సిగ్నల్స్ జంపింగ్ చేయకూడదన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన, మైనర్లు వాహనాలు నడిపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.

### వెన్నెల గద్దర్‌కు శుభాకాంక్షలు తెలిపిన వినయ్ కుమార్, హరికృష్ణ



వెన్నెలకు శుభాకాంక్షలు తెలుపుతున్న తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణ

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 25, ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి సారధి చైర్‌పర్సన్‌గా నియమితులైన స్వర్గీయ గద్దర్ కుమార్తె గద్దర్ వెన్నెలని సోమవారం జూబ్లీహిల్స్ లోని తెలంగాణ సంస్కృతి భవన్‌లో తూము వినయ్ కుమార్, తెల్ల హరికృష్ణలు కలిసి శాలువతో సత్కరించి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తూము విన య్ కుమార్ మాట్లాడుతూ గద్దర్ అడుగుజాడల్లో నడుస్తూ, తెలం గాణ సంస్కృతి సంప్రదాయాలకు మరింత వన్నె తెచ్చే విధంగా వివిధ కార్యక్రమాలను చేస్తూ, గద్దర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లడంలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ మీకు అందిస్తామని తెలియజేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టి.రాజాసింగ్

**గోషామహల్,నవంబర్ 25ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తన శక్తివంచన లేకుండాకృషి చేస్తున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ అన్నారు.ఈమేరకు జాంబాగ్‌డివిజన్ పరిధిలోని తోఫ్‌ఖానాలో సివరేజ్ పైపులైన్ నిర్మాణ పనులకు జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. జాంబాగ్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక అభివృద్ది పనులను చేపట్ట డం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్,చంపాలాల్ బండారి,తల్వార్‌శ్రీను,కృష్ణ,ఆలపురుషోత్తం,రామకృష్ణకటప్ప,రఘు,శైలేందర్‌యాదవ్,గణేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు నాంపల్లి కోర్టులో 75వ రాజ్యాంగ దినోత్సవం వేడుకలు

**హైదరాబాద్, నవంబరు 24,ప్రభాతవార్త**

నాంపల్లి క్రిమినల్ కోర్టులోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్స వము వేడుకలు మంగళవారం సాయంత్రం 4 గంటలకు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్రోపాలిటన్ సెషన్ జడ్జ్ బి సురేష్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జుడిషియల్ ఆఫీసర్స్,న్యాయవాదు లు, కోర్టు సిబ్బంది తదితరులు హాజరువుతారని రాజవర్ధన్‌రెడ్డి తెలిపారు.

## లారీ తగలటంతో ద్విచక్రవాహనదారుడు మృతి

**ముషీరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త:**

లారీ పక్కనుండి తగలటంతో ద్విచక్రవాహనంపై వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గాంధీనగర్ సీఐ డి.రాజు తెలిపిన వివరాల ప్రకారం దమ్మాయిగూడకు చెందిన ఎం.ప్రశాంత్, శివ, రాజు అనే ముగ్గురు యువకులు లేబర్ పనిచేసేవారు. ఆదివారం అర్ధరాత్రి లోయర్ ట్యాంక్‌బండ్ నుండి డియో బండిపై వారు ముగ్గురూ వస్తుండగా ముందున్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో పక్కనుండి లారీ బండికి తగిలింది. లారీ తగలటంతో బండి ఒక్కసారిగా పక్కకు పడిపోవటంతో బండిపై ప్రయాణిస్తున్న ముగ్గురూ క్రింద పడిపోయారు. ఈ క్రమంలో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందగా, శివ, రాజు చిన్న గాయాలతో బయట పడ్డారని సీఐ రాజు తెలిపారు.

## సకాలంలో విధులకు హాజరు కాకపోతే చర్యలు తప్పవు : ఎమ్మెల్యే శ్రీగణేష్

**-కంటోన్మెంట్‌లో బస్తీ దవాఖానల ఆకస్మిక తనిఖీ**



2వ వార్డు రసూల్‌పురా యూపిహెచ్‌సీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు

**కంటోన్మెంట్,నవంబర్ 25 ప్రభాతవార్త:** పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆయా బస్తీలలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖాన,ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది సకాలంలో హాజరై ,క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్. శ్రీగణేష్ తెలిపారు. సోమవారం 2వ వార్డులోని రసూల్ పురా, సి.బి.ఎన్. నగర్‌లలో కొనసాగుతున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, బస్తీ దవాఖానలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పట్ల రోగులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా ప్రైమరీ హెల్త్ సెంటర్లలో మెడికల్ ఆఫీసర్లు, వైద్య సిబ్బంది సకాలంలో విధులకు హాజరు కాకపోవడం పట్ల ఎమ్మెల్యే వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా దావఖానలో ఉన్న సిబ్బంది, హాజరు రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. సిబ్బంది వేలా పాల లేకుండా డ్యూటీలకు వస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. వైద్య ఆరోగ ్య శాఖ ఉన్నతాధికారులతో చర్చించి ప్రతి డిస్పెన్షరీలో బయోమెట్రిక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్‌సన్ రాజు, నరేశ్, మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## శాసన మండలి ఎన్నికల బరిలో సిపిఎస్ యూనియన్..

**-ఈ ఎన్నికలు సిపిఎస్ విధానంపై రెఫరెండం : సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ**




సమావేశంలో మాట్లాడుతున్న స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త**

వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఉమ్మడి కరీంనగర్ మెదక్ ఆదిలాబాద్, ఉమ్మడి నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించింది. ఈ కార్యవర్గ సమావేశం స్థితప్రజ్ఞ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, రాష్ట్ర కోశాధికారి నరేష్ గౌడ్‌లు, రాష్ట్ర కార్యవర్గం, 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు హాజరయ్యారు. ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థిగా తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ అభ్యర్థిగా ఎక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామిని రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. పాత పెన్షన్ సాధన ఉద్యమంలో ముందుంటు, మచ్చలేని చరిత్ర ఉన్న వారిని సీపీఎస్ యూనియన్ అభ్యర్థులుగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దింపుతున్నట్లు ప్రకటించారు. సీపీఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకురావాలనే అంశం పై ఎమ్మెల్సీ ఎన్నికలు రిఫరెండంగా నిలుస్తాయని రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ చెప్పారు. ఇటీవల జరిగిన ఉమ్మడి వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, గతంలో జరిగిన రెండు ఉపాధ్యాయ, రెండు గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి ఎన్నికల్లో సీపీఎస్ ఓట్లు కీలకంగా ఐయ్యాయని తెలిపారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సమావేశంలో అభినందనలు తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రతి సభ్యుడితో సభ్యత్వ రుసుము రూ.10గా నిర్ణయించారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాఖ సభ్యులు మ్యాన పవన్, లింగ మూర్తి, పోల శ్రీనివాస్, బుచ్చన్న, కిరణ్, కోటకొండ పవన్ కుమార్, నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మానసాదేవి హోమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీశైలం గౌడ్, మాడుగుల నాగఫణిశర్మ, సినీ నటుడు సుమన్

**నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, ప్రగతి నగర్‌లో సోమవారం పట్టాభి రామాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణములోని గౌరీ శంకర స్వామి ఆలయంలో కార్తీకమాసాన్ని పురస్కరించుకొని మానసాదేవి హోమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు కూన శ్రీశైలం గౌడ్, బ్రహ్మశ్రీ డా.మాడుగుల నాగఫణిశర్మలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తీకమాసం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు సుమన్, పిసిసి ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సుధీర్ రెడ్డి, సెక్రెటరీ ధనరాజ్ యాదవ్, అరవింద్, వెంకట్ రెడ్డి, రంగారెడ్డి, రాములు, రవీందర్, తులసీదాస్, ఉమా, జయ, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**హైదరాబాద్, నవంబర్ 25, ప్రభాతవార్త**



కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

అన్ని కులాలు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తుందని శేర్లింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. సోమవారం వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర్ నగర్‌లో గల సగర సంగం కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు భవనం ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ రోజాదేవి రంగారావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరైన సగర కులస్తుల అభ్యున్నతి కోసం పాటుపడతానని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అనేక ప్రాంతాలలో ఉన్న సగర కులస్తులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ వారి మంచి చెడులను పరిష్కరిస్తూ తనకు తోచిన సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇతర కులాలకు ఆదర్శంగా సగర కులస్తులు అన్ని రంగాల్లో రాణిస్తూ ఉండడం ఆదర్శనీయమన్నారు. తన కు మద్దతు తెలిపి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రజలకు రుణపడి ఉంటూ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ముందుకు సాగుతానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సగర మహిళా సంఘం సభ్యులు మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్లు ఇవ్వలని అభ్యర్థించగా అందుకు ఆయన సాను కూలంగా స్పందించారు. అదేవిధంగా సగర మహిళ భవనం నిర్మాణం కోసం తన వంతు సహాయ సహకా రాలు పూర్తిగా అందిస్తానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర సంగం ప్రధాన కార్యదర్శి ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, సగర ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆస్కానీ మారుతి సాగర్, జగద్గిరిగుట్ట సగర సంగం అధ్యక్షులు ఆస్కానీ కొండయ్య సాగర్, కోశాధికారి కొమ్ముల రాజేష్ సాగర్, సాగర సంగం రాష్ట్ర నాయకులు కేపి రామ్ సాగర్, రమేష్ సాగర్, కె.పి రాములు సాగర్, ఎం రాములు సాగర్, జి సత్యనారాయణ సాగర్, గౌరవ సలహాదారులు, సగర మహిళా సంఘం అధ్యక్షురాలు జి కుసుమసాగర్, కోశాధికారి సిహెచ్ జ్యోతి సాగర్, వార్డు కమిటీ సభ్యులు చంద్రమోహన్ సాగర్, యు వజన సంఘం అధ్యక్షులు ఎం మురళి సాగర్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ శేఖర్ సాగర్, కోశాధికారి సంపత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తికి ముక్తికి సంపూర్ణ ఆరోగ్యానికి అయ్యప్పే శరణం : గజానంద్ గురూజీ

**నిజాంపేట్, నవంబర్ 25, ప్రభాతవార్త**

అయ్యప్ప మాలధారనతో నలభై ఒక రోజుల దీక్ష వలన భగవంతునిపై అపారమైన భక్తితో పాటు కఠిన నియమాలను పాటించడం వలన సంపూర్ణ ఆయురారోగ్యాలతో భావిజీవితం గడపవచ్చని గజానంద్ జోషి గురూజీ అన్నారు. సోమవారం నిజాంపేట్ భ్రమరాంబ మల్లికార్జున దేవాలయం వ్యవస్థాపక కుటుంబ సభ్యుడు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి నివాసంలో జరిగిన అయ్యప్ప అభిషేక పడిపూజ కార్యక్రమాన్ని ఆయన వెంకటరెడ్డి స్వామి సంయుక్తంగా కన్నులపండగగా నిర్వహించారు. ఈ మహా పూజ కార్యక్రమానికి అయ్యప్ప ఆలయ చైర్మన్ కొలను చంద్రశేకర్ రెడ్డి స్వామి, రామాల యం చైర్మన్ కొలను శ్రీనివాసరెడ్డి స్వామి, అభయాంజనేయ ఆలయ చైర్మన్ ధనరాజ్ యాదవ్ స్వామి, ఏనుగుల మాధవరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అభిషేక్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, టేకుల ప్రవీణ్ రెడ్డి, మహేందర్ స్వామి, దీపక్ గురుస్వామి, జగన్ యాదవ్ స్వామి, దేవేందర్ స్వామి, తలారి సంతోష్ స్వామి, తిరుమల గ్రాఫిక్ విష్ణు స్వామి, ఇతర సన్నిదాన స్వాములు, గ్రామ ప్రముఖులు భక్తులు పాల్గొని అన్న ప్రసా దం స్వీకరించారు.

## ప్రతి కుటుంబ సొంతింటి కల నెరవేరాలి : ఎంపి డా.లక్ష్మణ్



రిబ్బన్‌కట్‌చేసి సంస్థ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపి డా. కె.లక్ష్మణ్ తదితరులు

**నాంపల్లి, నవంబరు 25 ప్రభాతవార్త :** సమాజంలో పేద, ధనిక తేడా లేకుండా ప్రతీ కుటుంబం తమకంటూ ఒక సొంతిల్లు ఉండాలని, కట్టుకోవాలన్న కలతో ఆశగా ఎదురు చూస్తూ ఎంతగానో కష్టపడుతుందని, అలాంటి ప్రతీఒక్కరి సొంతింటి జీవిత కల తప్పక నెరవేరాలని పార్లమెంటు సభ్యుడు డా. కె.లక్ష్మణ్ ఆకాంక్షించారు. ప్రస్తుత పరిస్థితుల్లో స్థలం ఉన్నా ఇల్లు కట్టాలంటే వివిధ శాఖల నుండి వివిధరకాల అనుమతులు, ఖర్చు, తగిన సమయం, నిర్మాణానికి కావాల్సిన వస్తువుల విషయంలో అవగాహన, పనులు చేసేవారి వివరాలు తెలియకపోవడం తదితర ఎన్నో కారణాలు, సమస్యలతో సొంత ఇల్లు కల కలగానే మిగిలి పోతుందని అన్నారు. ఇలాంటి వాళ్లకోసం అన్నింటా పూర్తి సహకారం అందించి, కోరుకున్న అన్ని హంగులతో సంపూర్ణంగా ఇంటిని నిర్మించి ఇవ్వడానికి జోష్‌పునార్ ప్రాజెక్ట్ అనే సంస్థ ముందుకురావడం హర్షదాయకమని వాసవి స్కైసిటీ బిల్డింగ్‌లో సంస్థ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బర్‌కట్‌చేసి లాంఛనంగా ప్రారంభించిన డా. కె.లక్ష్మణ్ మాట్లాడుతూ అన్నారు. ఒక్కచోటే అన్నిరకాల సదుపాయాలు కలగడం విశేషమని, సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనుకునే వారికి ఇదో సదావకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలకు న్యాయమైన రీతిలో సహకారం అందించాలని సంస్థ నిర్వాహకులకు సూచిస్తూ వారిని అభినందించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలి - శేరి సతీష్ రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న సతీష్ రెడ్డి

**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 25, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాస్తవపు ఆరోపణలు మానుకోవాలని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు వచ్చినప్పటికీ కాంగ్రెస్ నేతల ప్రోద్బలంతో చెక్కులు ఇవ్వడం లేదని విమర్శిస్తూ మాట్లాడిన మాటలకు ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం మీడియాతో మాట్లాడుతూ తన మీద కోపంతో కళ్యాణలక్ష్మీ చెక్కులు ఆపకండి, కూకట్‌పల్లి నియోజకవర్గంలో నెల రోజులుగా 550 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు నిలిపివేశారని పేర్కొని, మంత్రి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేస్తామని నెల రోజులుగా అధికారులు చెపుతున్నారు కానీ ఇవ్వడం లేదని విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పంపిణీ చేయలేదా అని ఆయన ప్రశ్నించారు. ప్రజల కోసం రాజకీయ పార్టీ ప్రజాప్రతినిధిగా మాట్లాడడానికి అవకాశం ఉంటుంది కానీ అబద్ధాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మండలి విప్ మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన బండి రమేష్‌లపై విమర్శలు చేస్తే సహించ ప్రసక్తే లేదన్నారు. రేపు ఉదయం 11 గంటల వరకు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయకపోతే ఎమ్మార్వో ఆఫీసు దగ్గర ధర్నా చేస్తానని అన్నారు. ఏనాడైనా తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో ధర్నా చేశావా అని ఆయన ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకునే ప్రయత్నం చేస్తున్నారు. 72 వేల మెజార్టీతో గెలిచానని జబ్బలు చరుచుకోవడం కాదు, మరి పార్లమెంట్ ఎన్నికల్లో ఆ 72,000 ఓట్లు ఎక్కడికి పోయాయో ప్రజలకు తెలుపాలన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారు ఎవరు ఏమిటో అనేది భవిష్యత్తులో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, నియోజకవర్గం కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రేష్మ, నజీర్ బాయ్, అక్బర్, పిడికిటి గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL. SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B.NAGAR**
**O.S.NO. 544 OF 2024**

Between:
**Smt. Alugubelly Kavitha & others ...PLAINTIFFS**
AND
**The Tahasildar, Abdullapurmet Mandal, Ranga Reddy District & another ...DEFENDANTS**
To
**All concerned ....DEFENDANT NO.2**

**NOTICE**

That the above named Plaintiffs filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Alugubelly Upendar Reddy s/o Late Alugubelly Linga Reddy, who died intestate on 09-02-2024 in a road accident by leaving behind the Plaintiffs as his legal heirs and successors to succeed his estate against you and another and the said suit is posted on **04-12-2024** for objections. If any person or persons is/are having any objections he/she/they may appear before the Hon'ble II Addl. Senior Civil Judge, Ranga Reddy District at L.B.Nagar on 04-12-2024 at 10:30 A.M. either in person or through an Advocate, failing which the matter will be decided as per law in your absence. **SCHEDULE 'A' PROPERTY:** All that piece and parcel of the Semi-Finished house on Plot No.7 (EAST PART), admeasuring 172 Sq.Yards, or its equivalent to 143.792 Sq.Mtrs, having build up area 1306 Sft, with R.C.C. Roof, in survey No.588, situated at SRI SAI KUTEER of Amberpet Kalan Village, Abdullapurmet Revenue Mandal, Ranga Reddy District, under Pedda Amberpet, Nagara Panchayath, under registration Sub District, Pedda Amberpet, Telangana State and bounded by: NORTH: Plot No.13, SOUT: 30' wide Road, EAST: Plot. No.8, WEST: Part of Plot No.7. **SCHEDULE 'B' PROPERTY:** All that piece and parcel of Open Plot No.45, admeasuring 150 sq.yards or equivalent to 125.41 sq.meters, in Sy.No.230E/1 & 240AA/1, situated at Kudakuda village, Chivvemla Mandal, Suryapet District, Telangana State and bounded by: NORTH : Plot No.44, SOUTH : Plot No.46, EAST : Plot No.36, WEST : 30' wide Road.

(BY ORDER OF THE COURT)
**B. MOHAN GOUD**
**Advocate,**
Flat No.203, Sai Harsha Towers, Hastinapuram, Hyderabad
**Phone No.9848059698**
**Counsel for the Plaintiffs**



**IN THE COURT OF THE HON'BLE XXIV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD**
**O.S. No. 167 of 2021**

Between:
**Kasupa Sandeep and others ...Plaintiffs**
AND
**Sri Kasupa Shiva Kumar (Died per LRs) and others ...Defendants**
To,
**1] M/s. RHC VENTURES LIMITED,** A Company Incorporated under the Companies, Act, 1956 having its Office at K.R. Towers, Banjarahills, Road No.12, Hyderabad, and SITE OFFICE AT: FLAT No. 112, First Floor, Symphony Royale Apt., H.No. 3-4-423 and 424, Narayanguda, Hyderabad., Represented by its Directors: -
**(1) Sri K. RANGA RAO & (2) Sri P. NITHIN.**
**2] Mrs. KonreddyAruna,** D/o. Sri K. Dharma Reddy, W/o. Dr. Raghuveer Dendi, Aged about 50 years, Occupation: Housewife, R/o. H.No. 1B/93B, Journalist Colony-B, Near Apollo Hospital, Jubilee Hills, Hyderabad.
And also at Flat No.205, II Floor, Rahul Towers, 3-4-424, Narayanguda, Hyderabad.
**3] Mr. M. Ramesh Kumar** S/o. M. Shankaraiah, Aged: 55 Yrs. 3-5-1093/19A, S.V. Colony, Narayanguda, Hyderabad-500029
**4] Mrs. M. Rani,** W/o. M. Ramesh Kumar, Aged: 49 Yrs. 3-5-1093/19A, S.V. Colony, Narayanguda, Hyderabad-500029

The Plaintiffs have filed the above suit for Partition and Separate Possession of Schedule "A", "B" and "C" properties, for declaration and cancellation declaring the Registered Gift Settlement Deeds, Sale Deeds executed in your favour in respect of flats purchased by you in Apartment known as Symphony Royale situated at Narayanguda, Hyderabad, mentioned in Suit Schedule D properties as illegal, null and void and not binding on the Plaintiffsand for other ancillary reliefs. The suit is now posted on **16-12-2024** for your appearance. You are therefore required to appear in person or through a duly appointed advocate before the Hon'ble XXIV Addl. Chief Judge, City Civil Court, Hyderabad on **16-12-2024 at 10:30 AM** in the above suit, failing which the Hon'ble court shall proceed to decide the matter based on the material available on record.

//ISSUED UNDER ORDER OF THE COURT//
**Sd/- M. NARASIMHA REDDY**
**Advocate**
**Ganu & Co. Advocates**
201, 202, Vipanchi Estates, Hyderguda, Hyderabad-500029. Telangana State.
**Phone: 040-23232837, 040-23234570**



**మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**

ప్రధాన కార్యాలయం : 7-1-59/7, ఇండియన్ బ్యాంక్ ఎదుట, ప్లాస్టిక్ వరల్డ్ ప్రక్కన, అమీర్‌పేట్, హైదరాబాద్-500016, మెయిల్ ఐడీ : ho@mahavdeerbank.com

**స్వాధీనతా ప్రకటన**
**(స్థిరాస్తి కొరకు)**
**[నిబంధన 8(1)]**

ఇదిలా ఉండగా,
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (చట్టం 2002 (54 ఆఫ్ 2002) క్రింద మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, లిమిటెడ్ H.O. అమీర్‌పేట, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి దిగువ సంతకందారు అయినందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నిబంధన 3)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ తేదీ: 06.07.2024న డిమాండ్ నోటీసు జారీ చేసినారు. రుణగ్రహీత: **శ్రీమతి రాజశ్రీ గోపి రెడ్డి భర్త జి. సునీల్ కుమార్ రెడ్డి,** R/O. ప్లాట్ నం.261, సాయి తేజ కాలనీ, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా-502319 & హామీదారులు: 1) జి. సునీల్ రెడ్డి, ప్లాట్ నం.261, సాయి తేజ కాలనీ, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా-502319 2) ఎం. కృష్ణా రెడ్డి, ఇ.నం.2-43, సాకిరెడ్డిపల్లి, కొత్తకోట, మహబూబ్‌నగర్, రుణగ్రహీత మరియు ఆస్తి యజమని **శ్రీమతి రాజశ్రీ గోపి రెడ్డి, భర్త జి. సునీల్ కుమార్ రెడ్డి,** R/O. ప్లాట్ నం.261, సాయి తేజ కాలనీ, ఇస్నాపూర్ గ్రామం, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి జిల్లా-502319 నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి పిలుపు ఇవ్వడమైనది.
1) టరమ్ రుణఖాతా నెం.1327, రూ.1,15,21,707.76/- (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఏడు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) 30.10.2024 వరకు వడ్డీ కలుపుకొని.
**మొత్తం సొమ్ము: రూ.1,15,21,707.76/- (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఏడు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) 01.11.2024 నుండి భవిష్యత్ వడ్డీ మరియు ఛార్జీలతో.**
సొమ్మును తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైనందున, రుణగ్రహీత, ఆస్తి యజమాని, హామీదారుడు, మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా, దిగువ సంతకందారుడు 21వ నవంబర్ 2024న సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే సదరు ఆర్డినెన్స్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ క్రింద దానిలో పేర్కొనబడిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని ప్రకటించడమైనది.
**రుణగ్రహీత, ఆస్తి యజమాని, మరియు హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా, ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఏవైనా డీలింగ్స్ జరిపినట్లయితే రూ.1,15,21,707.76/-** (రూపాయలు ఒక కోటి పదిహేను లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఏడు మరియు పైసలు డెబ్బై ఆరు మాత్రమే) **దానితో 30.10.2024 వరకు వడ్డీ కలుపుకొని మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్** ఛార్జీకి లోబడి ఉండునని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి కాల లభ్యతకు సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13యొక్క ఉప సెక్షన్ (8) సౌకర్యాన్ని రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.

**స్థిరాస్తి యొక్క వివరణ**
తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, ఇస్నాపూర్ గ్రామం వద్ద ఉన్న ఒక్కొక్క 1957 చ.అ' యొక్క బిల్ట్‌అప్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్, ఒకటవ అంతస్తు & రెండవ అంతస్తుతో 369 మరియు 370 కొలతల 300 చ.గజాల సర్వే నం.282/1లో, ప్లాట్ నం.207పై నిర్మించబడిన నివాసిత ఇల్లు మొత్తం అది అదంతా. సరిహద్దులు ఈ విధంగా: **ఉత్తరం:** 60" వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం.208, **తూర్పు:** ప్లాట్ నం.234, **పడమర:** 30" వెడల్పు రోడ్.

మహావీర్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తరపున
ప్రదేశం : హైదరాబాద్ సం/- (విజయ్ కుమార్ చౌధరి)
తేది : 21.11.2024 MD/CEO/అధీకృత అధికారి



**PUBLIC NOTICE**

Notice is hereby given that the Property Settlement Deed Document No. 7098 of 2023, dated: 10.10.2023being House bearing H.No.8-2-26, Srinagar Colony, of Panjagutta Hyderabad, consisting of Ground and First Floor, admeasuring 100 Square yards or equilentot 83.61 Square Meters, having Plinth Area of 750 Square Feet, 650 Square Feet., Respectively totalling to 1400 Square Feet, with RCC Roof belongs to my client Sri K. Kishore Kumar S/o. Sri K. Laxmi Narayana aged about 41 years, Occ: Business, R/o.H.No.6-3-90/2/1, Reddy Colony, Near Hanuman Temple, Shivarampally, Ranga reddy District.

Obtained by Settlement Deed any person or persons having any right title or interest by way of inheritance or claim aginst the said flat and shares should send their claims in writing to the undersigned along with the documentary evidence in support of the said claim thereof within 7 days of publication of the said notice to below address, failing which claims if any shall be deemed to have been waived.

**B SATHISH**
Advocate
Office at :H.No. 11-3-253, Sri Venkateshwara Colony, Saroornagar, Hyderabad. Telangana -500035
**Phone : 7702754538**
Email: sathish945besta@gmail.com



**IN THE COURT OF HON'BLE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, AT MALKAJGIRI**
**O.S.No. 1022 of 2024**

BETWEEN:
**Mrs. Godadevi Gunturu W/o (Late). GunturuRanganath, & 2 others ...Petitioners/Plaintiffs**
AND
**The Tahasildar & All Concerned ...Respondents/Defendants**
To,
**All Concerned.**

Please take notice that the petitioner's filed O.S.No. 1022 of 2024 to declare the Petitioner No. 1 and her son's as legal heirs of Gunturu Ranganath and the same is pending before Hon'ble III Additional Junior Civil Judge Court at Malkajgiri, and the Hon'ble Court was pleased to order notice all concerned. Thereby all concerned persons are directed to appear before the Hon'ble III Additional Junior Civil Judge Court at Malkajgiri, on **09/12/2024** in the above case in person or through an Advocate, failing which the above case will be heard ex-parte in your absence.

**R. NIKHIL SRI HARSHA**
**ADVOCATE**
#H.No. 11-1/148P, Pranavi Nilayam, Sai Priya Colony, Dammaiguda, Medchal-Malkajgiri District, Telangana, 500083.
**MOBILE NO. 9705195133**



**IN THE COURT OF THE HON'BLE XII th ADDL. CHIEF JUDGE; CITY CIVIL COURT; AT: SECUNDERABAD.**
**I.A. NO. 851 OF 2022**
**IN**
**O.S. NO. 67 OF 2012**

BETWEEN:-
**G. VISWANATHAM AND ANOTHER ...PETITIONERS/PLAINTIFFS**
AND
**RAJA RAGHAVENDER RAJA & OTHERS ...RESPONDENTS/ DEFENDENTS**
TO,
**1 Mr. Raghavender Raja,** S/o. Raja Venkateswarlu, LIC Agent, 16-11-29, Flat No.404, Abhyudaya Nivas Opp Farhat Hospital, Saleem nagar Colony, Malakpet, Hyd.
**6. Jaleel Khan,** HGA, LIC of India, City Branch-I, Surabhi Arcade, 2nd Floor, Bank Street, Koti, Hyderabad
**...RESPONDENTS DEFENDANTS No. 1 & 6**

Please take notice that the above named petitioner/plaintiff have filed the above I.A. to condone the delay in filing the seet a side the dismissal for default the O.S. and the same is posted for notice through publication to you. As such the above I.A. is posted on **10-12-2024** for your appearance. The concerned persons are hereby directed to appear either-in-person or through an advocate before the said Court at **10-30 a.m.** failing which the case will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
**Sd/- Sri. C. BALA GOPAL**
**Smt. S. AMEERUNNISA BEGUM**
**ADVOCATES**
WEST MARREDPALLY SECUNDERABAD.



**IN THE COURT OF THE HON'BLE XII th ADDL. CHIEF JUDGE; CITY CIVIL COURT; AT: SECUNDERABAD.**
**I.A. NO. 852 OF 2022**
**IN**
**O.S. NO. 68 OF 2012**

BETWEEN:-
**GARINEY VIJAYANATH ...PETITIONER/PLAINTIFF**
AND
**RAJA RAGHAVENDER RAJA & OTHERS ...RESPONDENTS/ DEFENDENTS**
TO,
**1 Mr. Raghavender Raja,** S/o. Raja Venkateswarlu, LIC Agent, 16-11-29, Flat No.404, Abhyudaya Nivas Opp Farhat Hospital, Saleemnagar Colony, Malakpet, Hyd.
**6. C.S. RAJU,** Development Officer code 47634, LIC of India City Branch-1-64, R/o 12-2-826/A/2 # 302, Srila Park Pride, Seinagar Colony, Hyderabad-500082
**7. Jaleel Khan,** HGA, LIC of India, City Branch-I, Surabhi Arcade, 2nd Floor, Bank Street, Koti, Hyderabad
**...RESPONDENTS DEFENDANTS No. 1, 6 & 7**

Please take notice that the above named petitioner/plaintiff have filed the above I.A. to condone the delay in filing the seet a side the dismissal for default the O.S. and the same is posted for notice through publication to you. As such the above I.A. is posted on **10-12-2024** for your appearance. The concerned persons are hereby directed to appear either-in-person or through an advocate before the said Court at **10-30 a.m.** failing which the case will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
**Sd/- Sri. C. BALA GOPAL**
**Smt. S. AMEERUNNISA BEGUM**
**ADVOCATES**
WEST MARREDPALLY SECUNDERABAD.



**IN THE COURT OF THE HON'BLE XII th ADDL. CHIEF JUDGE; CITY CIVIL COURT; AT: SECUNDERABAD.**
**I.A. NO. 853 OF 2022**
**IN**
**O.S. NO. 69 OF 2012**

BETWEEN:-
**G. VARUN KUMAR AND ANOTHER ...PETITIONERS/PLAINTIFFS**
AND
**RAJA RAGHAVENDER RAJA & OTHERS ...RESPONDENTS/ DEFENDENTS**
TO,
**1 Mr. Raghavender Raja,** S/o. Raja Venkateswarlu, LIC Agent, 16-11-29, Flat No.404, Abhyudaya Nivas Opp Farhat Hospital, Saleem nagar Colony, Malakpet, Hyd.
**6. Jaleel Khan,** HGA, LIC of India, City Branch-I, Surabhi Arcade, 2nd Floor, Bank Street, Koti, Hyderabad
**...RESPONDENTS DEFENDANTS No. 1 & 6**

Please take notice that the above named petitioner/plaintiff have filed the above I.A. to condone the delay in filing the seet a side the dismissal for default the O.S. and the same is posted for notice through publication to you. As such the above I.A. is posted on **10-12-2024** for your appearance. The concerned persons are hereby directed to appear either-in-person or through an advocate before the said Court at **10-30 a.m.** failing which the case will be heard and decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
**Sd/- Sri. C. BALA GOPAL**
**Smt. S. AMEERUNNISA BEGUM**
**ADVOCATES**
WEST MARREDPALLY SECUNDERABAD.

## సమగ్ర కుటుంబ సర్వేకు సహకరించండి : శ్రీనివాసరావు



సర్వే వివరాలను తెలుపుతున్న వక్కలంక

**హుడా కాంప్లెక్, 25 నవంబర్ ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని అందుకు ప్రజలంతా సహకరించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు కోరారు. ఆయన ఓ ప్రకనటలో మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వేలు విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలిపారు. అలాగా ఎవరింటికైనా సిబ్బంది రానట్లయితే తమకు తెలియజేసినట్లయితే ఆయా ఇండ్లకు సిబ్బందిని పంపించే ఏర్పాట్లు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబర్ 10వ తేదీలోగా అన్ని జిల్లాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేస్తారని కొన్ని చోట్ల సర్వే పూర్తి కాకపోతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నామని ఇప్పటికే అన్ని జిల్లాలలో 90శాతం సర్వే పూర్తి అయిందని రంగారెడ్డి జిల్లా అందులో ముందు ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి : ఎమ్మెల్యే



కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

**వనస్థలిపురం. నవంబర్.25.ప్రభాతవార్త :** బి.ఎన్. రెడ్డి.నగర్ డివిజన్ లోని సి.బి.ఐ. కాలనీలో కాలనీవాసులు సొంత నిధులతో నిర్మించుకున్న కమ్యూనిటీ హాల్‌ను ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సంక్షేమ సంఘం నాయకుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముందు తరాలకు ఉపయోగ పడేలా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శివారు కాలనీలో దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామన్నారు. 118 జి.ఓ.పై కొందరు కాలనీ వాసులను తప్పుదోవ పట్టిస్తున్నారని,ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ప్రజలకు ఏళ్లవేళల అందుబాటులో ఉంటామన్నారు.ఈకార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,నాయకులు సుమన్ గౌడ్,గడ్డం మల్లేష్ గౌడ్, శేఖర్,పొగుల రాంబాబు,శ్రీకాంత్, సంక్షేమ సంఘం అధ్యక్షుడు మువ్వ సతీష్ చౌదరి,శ్రీనివాస్ గౌడ్,మహేందర్ రెడ్డి,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## దిల్‌సుఖ్ నగర్ లో ఘనంగా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు



గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న క్రిస్టియన్ మైనారిటీ చైర్మన్ దీపక్ జాన్, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ, మాణిక్ అబ్రహం

**మలక్ పేట ,నవంబర్ 25, ప్రభాతవార్త:** మలక్ పేట పాస్టర్స్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్ షుక్ నగర్ లో ఆదివారం రాత్రి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలను, మొదటి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు ఎర్రోళ్ల మాణిక్ అబ్రహం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కమిషన్ చైర్మన్ దీపక్ జాన్, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీ తదితరులు విచ్చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండుగలు సాంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని పేర్కొన్నారు. అనంతరం ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనిత, శోభారాణి, శ్రీధర్ రాజ్, జేరుసలేం మత్తయ్య, బిషప్ లు సింగం, ఎంఎస్ దయానంద్, గోనె ఫిలిప్, డేవిడ్, క్రైస్తవ నాయకులు, సంఘ కాపరులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి విభాగం సారధి చైర్ పర్సన్‌గా వెన్నెలను నియమించడం అభినందనీయం : పోర్టల్ అధ్యక్షుడు మారుతి



చైర్ పర్సన్ వెన్నెలను అభినందిస్తున్న పోర్టల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మారుతీ తదితరులు

**మలక్ పేట ,నవంబర్ 25, ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి విభాగం సారధి చైర్ పర్సన్ గా వెన్నెల ను నియమించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర పోర్టల్ అసోసియేషన్ అధ్యక్షుడు మారుతి పేర్కొన్నారు. తెలంగాణ సాంస్కృతిక విభాగం సారధి చైర్ పర్సన్ గా పదవి బాధ్యతలు చేపట్టన వెన్నెలను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోర్టల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా చైర్ పర్సన్ వెన్నెలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం



కిషోర్‌కుమార్

**హయత్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువకుడు కన్పించకుండా పోయిన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ రామాంజనేయ కాలనీకి చెందిన చౌదరి కిషోర్‌కుమార్(20) ప్రైవేటు ఉద్యోగి. ఈనెల 23న సాయంత్రం 6 గంటల సమయంలో అతను ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లాడు. సాయత్రం అయి నా తిరిగి రాలేదు. ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. బంధు వులు, స్నేహితులను విచారించినా ఫలితం లేకపోవడంతో అతని తండ్రి రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసు లు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జలమండలి ఉద్యోగుల సమస్యలు ఎంప్లాయిస్ యూనియన్ (బి2898)తోనే సాధ్యం



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న సతీష్ కుమార్ తదితరులు

**హుడాకాంప్లెక్, 25 నవంబర్ ప్రభాతవార్త :** జలమండలి ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (బి 2898) ముందు వరసలో ఉంటుందని తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చవ్వ సతీష్ కుమార్ అన్నారు. ఎన్టీఆర్ నగర్ డివిజన్10 జలమండలి ఉద్యోగుల ఆహ్వానం మేరకు తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ (బి 2898) గౌరవ అధ్యక్షులు మధుయాష్ గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం ఎల్బీనగర్ జలమండలి కార్యాలయం ఆవరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చెవ్వ సతీష్ హాజరయ్యారు. ఈ సమావేశంలో డివిజన్ 10 మండలి ఉద్యోగులంతా రేపు జరగబోయే జలమండలి ఎన్నికల్లో తెలంగాణ జలమండలి ఎంప్లాయిస్ యూనియన్ గుర్తు అయినటువంటి త్రిశూలం గుర్తుకు ఓటేసి చెవ్వ సతీష్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ మన సంఘానికి అధికార పార్టీకి చెందిన మధుయాష్ గౌడ్ గౌరవ అధ్యక్షులుగా ఉన్నారని వారి సారథ్యంలో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ అల్లి శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రాజ్, దేవేందర్, ఆనంద్ రెడ్డి, రాజా, ప్రేమ్ కుమార్, యాదయ్య గుప్తా, సత్య బాబు, లక్ష్మణ్ కుమార్, లక్ష్మణ్ కుమార్ యాదవ్, శంకర్, ప్రకాష్ , తిరుపతి, వినోద్ గౌడ్, జయశంకర్, విట్టల్ బాబు, సి.రాజ్, రఫిక్ , నర్సింగ్ రాజ్, శంకర్, సత్య నాయక్ తో పాటు 130 హిందీ వర్కర్స్ పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఆరోగ్యంలో క్రీడల దోహదం చేస్తాయి : సబితా ఇంద్రారెడ్డి



క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించి అభిమానుల కోరిక మేరకు బ్యాట్ చేతబట్టి ఆడుతున్న మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యానికి దోహదం చేస్తాయమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ రాఘవేంద్రనగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ గ్రౌండ్ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి స్థానిక 4వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల పద్మ అంజయ్యతో కలిసి గ్రౌండ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం అభిమానుల కోరిక మేరకు ఆమె బ్యాట్ చేతబట్టి క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ వ్యాయామం, యోగా, క్రీడలు, ధ్యానం శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీటిలో ఏదో ఒకటి నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ బిఆర్ఎస్, బిజెపి పక్ష నాయకులు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు సిద్దాల లావణ్య పెద్ద బీరప్ప, ఎనుగుల అనిల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, నాయకులు పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అబ్బనమోని గోపి యాదవ్, బిజెపి నాయకులు కోడూరు సోమేశ్వర్, మెకం సుధాకర్ నేతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం భూమిశుద్ధి పూజ



**తుర్కయంజాల్ నవంబర్ 25,ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో తొర్రూర్ మరియు మునగనూర్ గ్రామం కొండపైన శ్రీ పద్మావతి సామెత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం , భూమిశుద్ధి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తెలంగాణ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, గ్రామ ప్రజలతో కలిసి ఘనంగా భూ శుద్ధి పూజ ఏర్పాటు చేయడం జరిగింది. ఎమ్మెల్యే వారు సోమవారం మన సొంత ప్రాంతమైన తోరూరు ముంగనూరు గ్రామం కొండ పైన పద్మావతి సామెత శ్రీ తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నందుకు మన అందరికీ ఆయురారోగ్యాలు మంచిగా ఉండాలని ఆ దేవుని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి,గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మనసుందన్ రెడ్డి, గుండ్ల పల్లి ధనరాజ్ గౌడ్, టి సి సి పి రాష్ట్ర కార్యదర్శి కొత్త కుర్మా శివకుమార్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మా మంగమ్మ శివ కుమార్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, భాస్కర్ చారి, కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, పి.విజయనంద్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, డాక్టర్ రాగ్య నాయక్, బోరో నాయక్ , తదితరులు, పూజల్లో పాల్గొన్నారు.

## రూ.85లక్షలతో నల్ల చెరువు అభివృద్ధి పనులు : ఎం.రజితరెడ్డి



ఉప్పల్ నల్ల చెరువులో డ్రోన్ ద్వారా మందుల పిచికారి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ నల్ల చెరువులో రూ.85లక్షల వ్యయంతో గుర్రపు డెక్క తొలగించి దోమల నివారణకు మందులు పిచికారి చేయిస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం నల్ల చెరువులో డ్రోన్ ద్వారా ద్రావణాల పిచికారి పనులు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ చెరువులో గుర్రపు డెక్క సమస్య తీవ్రంగా ఉందని, దోమల సమస్య ఇబ్బందికరంగా మారిందన్నారు. ఈ సమస్య పరిష్కారానికి గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టినట్లు తెలిపారు. దోమల నివారణ కోసం డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేయిస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేసి చెరువును సర్వంగా సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు బాకారం లక్ష్మణ్, లింగంపల్లి రామకృష్ణ, అకారపు అరుణ్, తుమ్మల దేవిరెడ్డి,సల్ల ప్రభాకర్‌రెడ్డి, కంచెమీది శ్రీనివాస్, బి.రాజు, పీరంబి, అలుగుల అనిల్‌కుమార్,అల్వాల భాస్కర్, అన్వర్‌పాషా, నాగూర్ బాషా, వెంకటేష్, బాకారం అరుణ్,రఘు గుప్త, షకీర్, మల్లికార్జున్,నాగరాజు, చంద్రశేఖర్‌రెడ్డి, నరేష్ పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం : ఎమ్మెల్యే



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి..

**నేరెడ్‌మెట్,నవంబర్25,ప్రభాతవార్త:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం లాంటిదని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని వినాయక్‌నగర్ డివిజన్ దినకర్ నగర్‌కు చెందిన అమృత అనారోగ్యంతో బాధపడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకోవడంతో మంజూరైన 1లక్ష 50వేల రూపాయల చెక్కును ఆయన బాధిత కుటుంబ సభ్యులకు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్‌కు అర్హులైన వారి కోసం తమ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్‌ను ఏర్పాటు చేసి ఇద్దరు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరుశరామ్ రెడ్డి, డివిజన్ వెంకన్న, బాలక్రిష్ణ, శివ, సాయి పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో టిడిపి సభ్యత్వ నమోదుకు స్పందన

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని మల్కాజిగిరి పార్టీ కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్‌లో టిడిపి అడ్‌హక్ కమిటి కన్వీనర్ డా.అంతగల్ల అశోక్ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో అశోక్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో టిడిపికి పూర్వ వైభవం ఖాయమన్నారు. పార్టీ కోసం పనిచేసిన వారికి తగు గుర్తింపు ఇస్తామని తెలిపారు. టిడిపి సభ్యత్వ నమోదుకు తీసుకునేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సిద్దయ్య, ఇమామ్, శంకర్, అంజయ్య, డివిజన్ మాజీ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, బండారు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు



ప్రభుత్వ పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన తిలకిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతోపాటు శాస్త్ర సాంకేతిక విద్య పట్ల అవగాహన కల్పించాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటి మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం చిలుకానగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆమె ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులతో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. వివిధ అంశాలపై విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకుంటున్నాయని, వారికి మరింత నైపుణ్యత కల్పించాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ ప్రదర్శనల ద్వారా విద్యార్థులకు చదువు పట్ల మరింత అసక్తి నెలకొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ అంజిరెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కొక్కొండ జగన్, మాస శేఖర్, మహమ్మద్, చేర్యాల శ్రీనివాస్, అశోక్ చారి, శ్యామ్, ఎన్‌జిఒ అగస్త మెంబర్లు వికాస్ పాల్గొన్నారు.

### శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో రుద్రాభిషేకం

**ఉప్పల్, నవంబరు 25 ప్రభాతవార్త :** ఉప్పల్ ఎన్‌జిఆర్ఐ వద్ద ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా ఆలయంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ పండితులు రవీంద్రశర్మ ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## శ్రీ గాయత్రి నగర్‌లో సమస్యల పరిస్కారానికి కృషి : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



శ్రీ గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,

**వనస్థలిపురం. నవంబర్.25.ప్రభాతవార్త** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ గాయత్రి నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నికయిన సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం మరియు కాలని సభ్యులు.. బిఆర్ఎస్ పార్టీ,బిఎన్. రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు శ్రీ కటికరెడ్డి అరవింద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఎల్‌బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్ మాట్లాడుతూ... కాలనీలోని పలు సమస్యలు త్రీఫేస్ కరెంట్, నూతన ట్రాన్స్ఫార్మర్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ట్రంక్ లైన్, కమిటీ హాల్ నిర్మాణము కొరుతు రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించి ముందుగా నూతన కార్యవర్గ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు నేనావత్ సూర్య నాయక్, ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జనరల్ సెక్రెటరీ చైతన్య రెడ్డి, జాయింట్ సెక్రటరీ గంగాధర్, కార్యవర్గ సభ్యులు జగదీష్ నాయక్, శ్రీకాంత్, నాగేందర్, అడ్వైజరీ సభ్యులు జగదీశ్వర్, ప్రసాద్, బసయ్య, శివరామకృష్ణ మరియు కాలని వాసులు పాల్గొన్నారు.

## ముగిసిన కాబడ్డి టోర్నమెంట్



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి రంగారెడ్డి

**తుర్కయంజాల్, నవంబర్25(ప్రభాతవార్త)** మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్ జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో 68వ మహిళ అండర్ 19 కబడ్డీ ఇంటర్ డిస్టిక్స్ స్టేట్ లెవల్ కాబడ్డి టోర్నమెంట్ 2024 -25 కబడ్డీ పోటీలను తుర్కయంజాల్ మున్సిపాలిటీ వై చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.సోమవారం ముగింపు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై గెలిచిన విద్యార్థులకు.బహుమతులు అందజేశారు.అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ....విద్యతోపాటు క్రీడలలో రాణించాలని, అన్నారు.ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాల నుండి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, యువత చదువుతోపాటు క్రీడలలో రాణించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి. క్రీడలు మానసిక శరీరక వికాసానికి కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కుర్మా కార్తీక్ మహమ్మద్ గౌస్, డాచార్లపల్లి శ్రీపాల్ రెడ్డి, ఆనంద్ గౌడ్, వెంకటేష్, శ్రీను నాయక్, మల్లెల బాల్రాజ్,తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలి



సీసీ రోడ్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్

**హయత్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** సీసీరోడ్డు నిర్మాణంలో నాణ్యతను పాటించాలని, రోడ్డుపై నీరు నిలువకుండా లెవెల్స్‌ను పాటించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని సూర్యనగర్ కాలనీలో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను ఆయన అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాలనీలో వేస్తున్న సీసీరోడ్లను కాలనీవాసులు ఎప్పటికపుడు పరిశీలించి నాణ్యతపై అనుమానాలొస్తే వెంటనే అధికారుల దృష్టికి కానీ తీసుకురావాలని సూచించారు.కార్యక్ర మంలో డీఈఈ దామోదర్,ఏఈ హేమునాయక్ పాల్గొన్నారు.

### సమగ్ర కుటుంబ సర్వే కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ : కమిషనర్

**హయత్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా కొనసాగుతున్న కుటుంబ సర్వేలో భాగంగా పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో సర్వే దాదాపుగా పూర్తి కావొస్తుందని కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు సర్వే వివరాలు అందించని వారు ఈనెల 25, 27 తేదీల్లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. దీనికోసం మున్సిపాలిటీ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివరాలకు మేనేజరు కిరణ్‌కుమార్ (8121437392), బిల్ కలెక్టర్ జమున(99120 50 475)లను సంప్రదించాలన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పూర్తిచేయడానికి సహకరించాలని కోరారు.

## నందిహిల్స్ కవి హనుమంత్‌రెడ్డికి కురుమూర్తి దేవస్థానం పురస్కారం



సంస్థానాధీశ వారసుని నుండి పురస్కారం అందుకుంటున్న కవి హనుమంతరెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మీర్‌పేట్ నందిహిల్స్‌కు చెందిన నాటి తొలి తెలంగాణ ఉద్యమ విద్యార్థి నేత, నేటి కవి హనుమంత్‌రెడ్డికి పురస్కారం సన్మానం జరిగింది. కురుమూర్తి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంస్థానాధీశ వారసుడు రాజా రాంభూపాల్ చేతుల మీదుగా హనుమంత్‌రెడ్డిని సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక నాటకరత్న బెల్లం సాయిలు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ శివసాయినగర్‌లో ఘనంగా అన్నాభిషేకం

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివసాయినగర్ కాలనీలోనున్న శ్రీ గౌరీ నీలకంఠేశ్వర సమేత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శివునికి అన్నాభిషేకం చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో జరిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తీగల సుభాష్‌రెడ్డి చేతుల మీదుగా అర్చకుడు శ్రీకాంత్ శర్మ వేద మంత్రోచ్చారణలతో శివలింగానికి అన్నాభిషేకం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మెంబర్లు వెంకట కృష్ణారావు, సంతోష్‌రెడ్డి, వెంకట రమణ, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీలక్ష్మీ గణపతిరావు, పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా క్రీడోత్సవాలు




క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

**నాచారం, నవంబర్ 25 ప్రభాతవార్త:** పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో గ్రాండ్‌గా తేజస్ క్రీడో త్సవాలు ఘనంగా నిర్వహిచారు. వివిద క్రీడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి స్కూల్ యాజమాన్యం బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన నందిని ఆగసర తన ప్రోత్సహకరమైన మాటలతో క్రీడల ఉపయోగాలపై మాట్లాడి విద్యార్థుల్లో ఉత్సహాన్ని నింపారు. ప్రతి ఒక్కరికి చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అన్నారు. ఈ సందర్భంగా 50 మీటర్ల రన్నింగ్ రేస్, రిలే రేసులు, మిక్స్‌డ్ రిలేతో సహ అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు అకాడమిక్ అచీవర్లకు అవార్డులను అందజేశారు. అనంతరం ప్రిన్సిపల్ వార్షిక నివేదికను చదివి వినిపించారు.ఈ సందర్భంగా బెస్ట్ అథ్లెట్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.గ్రేడ్..3 నుంచి 5వరకు విద్యార్థుల గ్రాండ్ ఫినాలే ప్రదర్శనతో వేడుక ముగిసింది.

## భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

**హయత్‌నగర్, నవంబరు 25 ప్రభాతవార్త:** త్వరలోనే పూర్తిస్థాయిలో సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటుచేసి కాలనీవాసులకు ఇబ్బందులు లేకుండా చూస్తానని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. హయత్‌నగర్ ప్రాంతంలోని గాయత్రీ నగర్ కాలనీలో సీసీరోడ్లు, భూగర్భ డ్రైనేజీ ఇబ్బందులపై కాలనీ వాసుల ఫిర్యాదు మేరకు ఆయన సోమవారం కాలనీలో పర్యటించారు. ఈసందర్భంగా కాలనీలోని రోడ్లను పరిశీలించిన ఆయన కాలనీవాసులతో మాట్లాడారు. కాలనీలో కొంతమేర డ్రైనేజీ పనులను పూర్తి చేశామని త్వరలోనే పూర్తిస్థాయిలో పనులను చేపట్టి కాలనీవాసులకు సమస్యలు లేకుండా చూస్తామన్నారు. దశలవారిగా సీసీరోడ్లను సైతం పూర్తిచస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రాజుయాదవ్, ప్రధాన కార్యదర్శి జయతేజ, ప్రతినిధులు ఆర్లయ్య, అశోక్, అంజి, రాజు, సాయికృష్ణ, గోపి, రమేష్ పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ మీట్‌లో మీర్‌పేట్ విద్యార్థులు జయకేతనం



మీర్‌పేట్ నారాయణ విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి

**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** వనస్థలిపురం జోన్ నారాయణ స్పోర్ట్స్ మీట్‌లో మీర్‌పేట్ బ్రాంచి నారాయణ ఐఐటి ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. వివిధ పోటీల్లో సత్తా చాటిన పలువురు విద్యార్థులు ట్రోఫీలు, పతకాలు సాధించారు. ఖోఖోలో జూనియర్స్, సీనియర్స్ బాలికల జట్లు ప్రథమ స్థానంలో అదే విధంగా క్రికెట్‌లో, కబడ్డీలో ప్రథమ స్థానంలో నిలిచారు. జూనియర్ కబడ్డీలో బాలుర జట్టు, సీనియర్ కబడ్డీలో బాలుర జట్టు, రన్నింగ్‌లో జూనియర్ బాలికలు ద్వితీయ స్థానంలో నిలిచారు. సీనియర్ ఖోఖోలో బాలురు, కబడ్డీలో బాలికలు, రన్నింగ్‌లో బాలురు, చెస్‌లో బాలురు, బాలికల జట్లు విజేతలుగా నిలిచారు. అయితే స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమం సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా విజేతలు ట్రోఫీలు, పతకాలు అందుకున్నారు. కాగా క్రీడా పోటీల విజేతలను నారాయణ జిఎం గోపాల్‌రెడ్డి,ఎజిఎం రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ బాబ్జీ, ఉపాధ్యాయులు అభినందించారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో 86 శాతం సర్వే పూర్తి : కమిషనర్



**సరూర్‌నగర్, నవంబర్ 25 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొ రేషన్‌లో సోమవారం నాటికి 86 శాతం సర్వే పూర్తయ్యిందనీ మరో రెండు రోజుల్లో నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకొని వంద శాతం పూర్తి చేస్తామని కమీషనర్ పి.సరస్వతి స్పష్టం చేశారు. మరో రెండు రోజుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ సర్వే, కుల గణన సర్వే ముగుస్తున్న నేపథ్యంలో ఆమె బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు సంబంధించిన వివ రాలను వెల్లడించారు. ప్రారంభమైన రోజు నుండి సోమవారం వరకు కార్పొరేషన్‌లోని మొత్తం 32 డివిజన్లలో 35,385కు టుంబాల సర్వే పూర్తి కావడం జరిగిందని వివరించారు. అయితే ఏ కారణం చేతనైనా డివిజన్లలో ఎక్కడైనా కుటుంబ, కుల గణన సర్వే జరగకుండా ఉన్నట్లయితే కార్పొరేషన్ నోడల్ ఆఫీసర్ ఎన్.నర్సింహరాజు (డిఇఇ) ఫోన్ నెం.9849452398ను సంప్రదించాలని ఆమె సూచించారు.

### వివరాలు వెల్లడించని వారి నుండి లేఖ తీసుకోవాలి

కార్పొరేషన్‌లో కుటుంబ, కుల గణన సర్వేలకు సంబంధించి తమ వివరాలను తెలపడానికి నిరాకరించిన వారి నుండి లేఖను తీసుకోవాలని ఎన్యూమరేటర్లను ఆదేశించామని కమీషనర్ సరస్వతి తెలియజేశారు. అదే విధంగా ఇంటికి తాళాలు ఉన్నట్లయితే సంబంధిత యజమానులకు ఫోన్ చేసి సమయం తీసుకొని వివరాలు నమోదు చేయాలని సూచించామని ఆమె పేర్కొన్నారు.